కేశ తుసుమ్
మంచి తలనూనె
అపూర్వ తైలము. మెదటికి పుష్టి నిచ్చి, దురదను పోగొట్టి, జుట్టురాలుట నివారించును. కేశాభివృద్ధికి మిగుల మంచిది.
రథేడ్ ట్రేడింగు కంపెనీ,
21, తులసింగమ్ వీధి,
పాతాళ్పేట — మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

The Andhra Patrika, Madras. } Regd No. M. 1118. Vol. 34 No 233 FRIDAY 19th DECEMBER 1947 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

మదరాసు రేసులు
1947-48
డిశంబరు మీటింగు
20-12-1947 తేది శనివారము
ది రేస్ క్లబ్ కప్

జమీందారులకు చెల్లించే పరిహారనిర్ణయం: రాష్ట్రాలకు పూర్తిస్వాతంత్ర్యం

శాంతిమార్గాన అధికారమార్పుకు ప్రయత్నింపమని డచ్, ఇండోనీసియన్ వర్గాలకు పండిట్ నెహ్రూ విజ్ఞప్తి

భారతదేశంలో బ్రిటిష్‌వారనుసరించిన పద్ధతి అనుసరణీయమని సూచన

బటేవియా, డిసెంబరు 17: భారత దేశంలో పరిపాలనాధికారం బ్రిటిషువారినుండి భారతీయులకు ఎంత శాంతియుతంగా సంక్రమించిందో అదే విధంగా, అదేపద్ధతిన ఇండోనీసియాలోనూ జరుగునట్లు మన ఇండోనీసియను, డచ్ మిత్రులు ప్రయత్నింపవలెను. ఇచ్చి పుచ్చుకోవాలనే తత్వంలో, ఒకరినొకరు 'అర్థం చేసుకొని వ్యవహరించినందున భారతదేశంలో అధికారప్రదానం ఎలాంటి సంఘర్షణా లేక జరిగింది. ఐక్యరాజ్యసమితి అధ్వర్యాన ప్రస్తుతం జరుగుతూ ఉన్న సభాభాషణలు భారతదేశం ఆశ, ఆసక్తులతో గమనించుతూ ఉంటుంది" అని భారత అధినివేశ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ ప్రస్తుత రాజీ సంప్రతింపులలో పాల్గొంటున్న డచ్ ఇండోనీసియను ప్రతినిధివర్గాలకు పంపిన సందేశంలో ప్రకటించారు.

బటేవియాలోని భారత అధినివేశ ప్రతినిధి యన్. రాఘవన్‌గారు ఈ ప్రతినిధివర్గాలకూ, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఏర్పాటుచేసిన మధ్యవర్తిసంఘ సభ్యులకూ, ఇండోనీసియాలోని డచ్ లెఫ్టినెంట్ గవర్నర్ జనరల్ డాక్టర్ వాన్‌మూక్ ప్రభృతులకు నేడు విందుచేశారు. పండిట్ నెహ్రూ పంపిన సందేశాన్ని రాఘవన్ గారు ఈ విందు సమయంలో చదివి వినిపించారు. ప్రధానామాత్యుడు పండిట్ నెహ్రూ తమ సందేశంలో ఇండోనీసియా స్వాతంత్ర్య ఉద్యమంపట్ల భారతదేశ సానుభూతి జగద్వితమేనని స్పష్టంచేస్తూ, ఉభయ ప్రభుత్వాలమధ్యా సాయుధ సంఘర్షణకు దారితీసిన విభేదాలు ఇంకా మీఁటి రక్తపాతానికి ఆస్కారమివ్వక పరిష్కరింప బడాలని శాంతి నాకాంక్షించు భారతదేశము వాంఛించు చున్నదని తెలిపిరి.

డచ్చివారి విపరీత ప్రతిపాదనలు

ఇండోనీషియా తిరస్కృతి

బటేవియా, డిసెంబర్ 17: ఇండోనీషియా యుద్ధ విరమణకై ఐక్యరాజ్య సమితి సౌహార్దసంఘం వారు ఆదిలో సూచించిన పద్ధతికి డచ్చివారు కొన్ని సవరణలు ప్రతిపాదించారు. డచ్చివారి ప్రతిపాదనలను ఇండోనీషియా రిపబ్లిక్కు పంపిన సమాధానం నిరాకరణకు తుల్యమేనని విశ్వసనీయమైన రిపబ్లికన్ వర్గాల ద్వారా తెలుస్తున్నది. ఐక్యరాజ్య సమితి సౌహార్దసంఘం సూచించిన పద్ధతి సమంజసంగానూ న్యాయంగానూ ఉందనీ, దానినే తాము పరిష్కారమార్గంగా స్వీకరించగలమనీ, ఇండోనీషియా రిపబ్లిక్కు రాయబారసంఘం జవాబు ఇచ్చిందట.

ఉభయపక్షాల సేవలు ఇప్పుడు ఎక్కడ ఉన్నవి అక్కడ నిలిచిపోవాలనీ, డచ్చి సైనికశ్రేణికి వెనుక తట్టున, అక్కడక్కడా తమకు లొంగకుండా స్థావరాలేర్పరుచుకొని ఉన్న రిపబ్లిక్ సైన్యదళములను ఉపసంహరించవలెననీ డచ్చి ప్రతినిధివర్గం సవరణలు ప్రతిపాదించింది అక్రమిత ప్రాంతంలో ఉంటూ ప్రాణాలర్పించియైనా శత్రువును ప్రతిఘటించడానికి ఉద్యుక్తులైన ఈ రిపబ్లికు అనుయాయులను తాము బలి ఇవ్వడం కలలోనైనా తలపోయదగిన విషయంకాదని ఇండోనీషియా రిపబ్లిక్కు పత్రువారు ప్రకటించారు.

డచ్చి ప్రధానమంత్రి డా॥ లూయీ బీల్ తేపు సెలెబీస్ దీవిరాజధాని అయిన మెకాసర్‌పు బయలుదేరి పోవచ్చునని అధికారిత్వాప్రకటించబడింది. నెదర్లాండ్స్ కూ, నూతన తూర్పు ఇండోనీషియా ప్రభుత్వానికీ ఒక సహకార ఒడంబడిక కుదర్చడానికి లూయీబీల్ మెకాసర్ వెళ్ళుతున్నాడు.

రివెన్యూ మంత్రుల సమావేశంలో వ్యావసాయక సమస్యలపై చర్చలు

సమగ్రభూమి సంస్కరణల సూచించుటకు ప్రవీణుల సంఘ స్థాపన

న్యూఢిల్లీ, డిసెంబరు 17: రాష్ట్రాలన్నింటిలోనూ పరిస్థితులు ఒకేవిధంగా లేనందున, జమీందారీలను రద్దుచేసే విషయంలో ఏ రాష్ట్రాని కారాష్ట్రం స్థానిక పరిస్థితుల ననుసరించి, రాష్ట్ర అభిప్రాయాన్ని గ్రహించి పరిహారం ఇచ్చే విషయం నిర్ణయించుకోవలసిందేనని నిన్నటినుంచీ ఇక్కడ సమావేశమౌతున్న రాష్ట్ర రివెన్యూ మంత్రుల సమావేశం తీర్మానించింది. వివిధరాష్ట్రాలలో తయారు చేయబడిన వివిధపథకాలను పరిశీలించిన మీదటే ఈ నిర్ణయం జరిగింది.

అన్ని రాష్ట్రప్రభుత్వాలూ జనవరిమాసం ఆఖరులోగా తమ జమీందారీ రద్దు బిల్లుల ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి సమగ్రమైన, సంపూర్ణమైన నివేదికలను భారత అధినివేశప్రభుత్వ ఆర్థిక శాఖకు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ కార్యాలయానికీ పంపాలని హెచ్చరిక చేస్తు వేరొక తీర్మానం చేసింది.

న్యాయమైన పరిహారం ఇచ్చినమీదట జమీందారీలను రద్దు చేసి ఆ ఎస్టేట్లను ప్రభుత్వం స్వాధీన పరుచుకోవడం, తదనంతరం అమలు జరుగవలసిన భూమి అమరకపు విధాన సంస్కరణలూ, ఇతరాదివిషయాలనుకూడా ఈ రివెన్యూమంత్రుల సమావేశం దీర్ఘంగా చర్చించింది. బిహార్ రివెన్యూమంత్రి క్రిష్ణవల్లభ సాహాప్రతిపాదనపై వివిధరాష్ట్రాల్లోని వ్యవసాయిక, భూమి అమరకపు విధానములను, ఆయా ప్రాంతములందలి పరిస్థితులను పరిశీలించి భూమి అమరకపు విధానము తదితర వ్యవసాయక సమస్యలకు సంబంధించి సూచనలు చేయడానికి కాంగ్రెస్ అధ్యక్షుడు ఒక ప్రవీణులసంఘాన్ని ఏర్పాటుచేయాలనీ, ఈ సంఘంవారు తమ నివేదికను 1948 మార్చి 31 లోగా సమర్పించాలనీకోరుతూ ఒకతీర్మానంచేశారు. ప్రవీణుల సంఘం సభ్యుల పేర్లు త్వరలోనే కాంగ్రెసు అధ్యక్షుడు ప్రకటిస్తారు.

ఈసమావేశానికి అధినివేశ ప్రభుత్వ వ్య

(2-వ పేజి చూడుడు)

పశ్చిమ జర్మనీ ఆర్థిక సమైక్యత

ఇంగ్లండు - అమెరికా ఒడంబడిక

లండన్, డిసెంబర్ 17: ఆంగ్లో-అమెరికన్ జర్మనీ భూభాగాల ఆర్థిక సమైక్యతకు సంబంధించిన 1946 ఒడంబడిక సవరింపబడిందనీ, యీ కొత్త ఒడంబడిక ననుసరించి 1948 డిసెంబరు 31 వరకూ జర్మనీ డాలర్ దిగుమతుల కయ్యే వ్యయంలో మూడు వంతులు అమెరికా భరిస్తుందని యీ రాత్రి లండన్ వాషింగ్టన్ నగరాలలో ప్రకటింపబడినది.

జర్మనీ ఎగుమతి దిగుమతి వ్యాపార విధానంలో మూడువంతుల బాధ్యతను అమెరికాయే వహిస్తుంది. ఇక స్టర్లింగు ప్రాంతాల నుండి ఆంగ్లో-అమెరికన్ జర్మనీకి దిగుమతి అయ్యే అవసరవస్తువుల వ్యయాన్ని భరించడానికి బ్రిటన్ ఒప్పుకున్నది.

మౌంట్‌బాటెన్ గవర్నర్ జనరల్ ఉద్యోగకాలం

1948 ఆఖరువరకూ వుండాలని భారతప్రభుత్వ కోరిక

లండన్, డిసెంబరు 18: 1948 మార్చి 31-వ తేదీ తర్వాతకూడా లార్డ్ మౌంట్‌బాటెనే ఇండియాకు గవర్నర్ జనరల్‌గా వుండేటట్లు ఆయన ఉద్యోగకాలాన్ని పొడిగించవలసిందని భారత ప్రభుత్వం బ్రిటిష్ ప్రభుత్వాన్ని కోరినట్లు చాలా నమ్మకంగా తెలుస్తున్నది. 1948 ఆఖరు వరకూగాని, 1949 లో నూతనరాజ్యాంగం కింద దేశంలో ఎన్నికలు జరిగేవరకూగాని మౌంట్‌బాటెన్ గవర్నర్ జనరల్‌గా వుండాలని ఇండియాప్రభుత్వం తెలియజేసింది. నూతనరాజ్యాంగంకింద రాష్ట్రపతి ఎన్నిక జరగగానే మౌంట్‌బాటెన్‌విరమించవచ్చునని, అప్పుడే సర్వస్వతంత్ర భారత రిపబ్లిక్ స్థాపితమై, అధినివేశ ప్రతిపత్తి అంతమవుతుందనీ దీన్నిబట్టి ఊహించవలసి వస్తున్నది. ఈలోపుగా బ్రిటన్—ఇండియా వివిధసమస్యలనూ నింపాదిగా చర్చించుకొని పరిష్కరించుకోవచ్చు.

బ్రిటన్ భారతదేశాల అన్యోన్య సంబంధాలు

యూరపియన్ సంఘసభ్యుల హామీ

కలకత్తా, డిసెంబర్ 17: "బ్రిటనుకూ, ఇండియా పాకిస్థాన్‌లకు మంచి భవిష్యత్తు ఉన్నది అపోహలూ, కలతలుకలగకుండా వుండాలంటే ఇరుపక్షాలూ నిష్కపటంగానూ, హృదయపూర్వకంగానూ వ్యవహరించాలి. ఈ దేశాల్లోవున్న యూరపియన్ ప్రజలు ఈ అన్యోన్య సంబంధాలను అభివృద్ధి చేసేందుకు తగిన దోహదం చేయాలి" అని యూరపియన్ సంఘ అధ్యక్షుడు లోవన్‌హార్డ్, ఈవేళ కలకత్తాలో జరిగిన వార్షిక సమావేశంలో హెచ్చరించాడు.

"నిన్న జరిగిన సమావేశంలో బ్రిటిషు కూ మిగిలిన దేశాలకూ అన్యోన్య సంబంధాలనే దోహదం చేయటమే తమ ఆశయమని మనసంఘం తిరిగీ ఉద్ఘాటించింది. దానిని సాధించేందుకు సంఘం శాయశక్తులా ప్రయత్నిస్తుంది. ఇంతవరకూ కేంద్ర, రాష్ట్ర శాసనసభల్లో యూరపియన్ వర్గానికి ప్రాతినిధ్యంవుండేది. వారప్పుడు ఈ దేశానికి భక్తివిశ్వాసాలతో తోడుపడ్డారు. ప్రస్తుత రాజ్యాంగంలో జరిగిన మార్పులను బట్టి ఆ ప్రాతినిధ్యం పోయింది. అయినప్పటికీ ఈ దేశాభివృద్ధికి మా సాధ్యమయినంతవరకూ సహాయం చేస్తూవుంటాము."

సమావేశానికి ఇండియాలో బ్రిటిషు హైకమిషనర్ సర్ లెరెన్స్‌సన్, ట్రేడ్ కమిషనర్ సర్ ఎడ్వర్డ్ బెంథాల్, సి. పి. లాగన్, సర్ పెర్సివాల్ గ్రిఫిత్స్ మొదలైన ప్రముఖులు హాజరయినారు.

కమ్యూనిజం ప్రతిఘటనకై వెంటనే చాంగ్‌కైషేక్‌కు అమెరికా సహాయం చేయాలని జనరల్ వెడ్‌మేయర్ హెచ్చరిక

కాశ్మీర్ యుద్ధగతి

న్యూఢిల్లీ, డిసెంబరు 17: రక్షణశాఖవారు నేటిరాత్రి ఈక్రింది ప్రకటన గావించిరి: భారత సైనికులు మార్గావరోధముల నధిగమించి జాంగర్ ప్రాంతములో దురాక్రమణదార్ల ముఠాతో పోరాడి వారిని చెల్లాచెదరు చేసిరి. ఈప్రాంతమునందే మన గస్తీగళములు మరియొక రుండగీంద్ర ముఠాతో పోరాడిరి. జమ్మూరాష్ట్రములోను, యూరీప్రాంతములోను గస్తీపనులు సాగుచున్నవి.

తక్షణసహాయావశ్యకతను గురించి సెనెట్ ఉపసంఘసమావేశంలో ప్రకటనలు

వాషింగ్టన్, డిసెంబరు 17: కమ్యూనిజంను ప్రతిఘటించుటకుగాను జనరలిస్సిమో చాంగ్ కైషేక్‌కు అమెరికా తక్షణం సహాయం చేయాలని జనరల్ ఆల్బర్ట్ వెడ్‌మేయర్ నేటొక హెచ్చరిక చేశారు. క్రిందటిపేసవిలో ఈయన సంగతి సందర్భాలను విచారించి స్వయంగా విషయసేకరణ నిమిత్తం చైనా, కొరియా సంచారంచేశారు. చైనాకు ఆర్థిక సహాయం చేయడమేగాక సైనిక సామగ్రిని కూడా విరివిగా పంపాలని వీరు సూచించారు.

చైనాకు "అవధిన సహాయం" చేయడం అవసరమవునా కాదా అనే సమస్యను ఇవాళ అమెరికన్ సెనెట్ అధ్యక్షుడు ఉపసంఘం పరిశీలించుతూఉంది. ఆ సంఘంయెదుట సాక్ష్యం ఇస్తూ వెడ్‌మేయర్ పైవిధంగా ప్రకటించారు. వెడ్‌మేయరు తన సంచారానంతరం తయారుచేసి అమెరికా అధ్యక్షుడికి సమర్పించిన నివేదిక ఇప్పటివరకూ బహిరంగం కాలేదు. అధ్యక్షుడూ, ప్రభుత్వ కార్యదర్శి అనుమతించే పక్షంలో ఈసంఘం రహస్యసమావేశంలో ఆ నివేదికాంశాలను పరిశీలింపవచ్చునని జనరల్ వెడ్‌మేయరు ప్రకటించారు.

జనరలిస్సిమో చాంగ్ కైషేక్‌నుగురించి వెడ్‌మేయర్ ఇలా చెప్పారు: ఆయన చాలా ధైర్యంగలవాడు. ఆయన్ని అభిమానించకుండా ఉండాలని నేను తయారైనాను. కాని ఆయన మన సహాయానికి పాత్రుడైనవాడు. మంచి ఋజువర్తన కలవాడు. మీరు మెచ్చుకొని గౌరవింపదగ్గ నడవడి గలవాడు చాంగ్ కైషేక్."

లోగడ మాస్కోలో అమెరికా రాయ

(3 వ పేజీ చూడుడు)

"వస్తూత్పత్తి నివృద్ధిచేయడానికి పారిశ్రామికులూ, పనివారు పనిచేయాలి"

అఖిలభారత పారిశ్రామిక మహాసభలో అధినివేశ ప్రధాన మంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 18: ప్రధాని పండిట్ జవహర్‌లాలు నెహ్రూ యీరోజున పారిశ్రామిక సమావేశంలో ఉపన్యసిస్తూ, దేశంలో ఉత్పత్తి నానాటికి క్షీణిస్తున్నదని, దీనిని సత్వరం అరికట్టాలని, హెచ్చరించాడు. శ్రామికులకు పెట్టుబడిదారులకు మధ్య, ప్రస్తుతం ఉత్పత్తిని పెంచడానికిగాను, ఒక విధమైన సమాధానం కుదరవలసిన అవసరం అన్న విషయాన్ని తాను సమర్థిస్తున్నానని నెహ్రూ అన్నాడు.

డిసెంబర్ 29 వ తేదీన బొంబాయిలో ప్రారంభం కానున్న కార్మికసమ్మేళనం నిరసిస్తూ, సమ్మెను ప్రోత్సహిస్తున్నవారు తమ నిర్ణయాన్ని పునరాలోచించాలని నెహ్రూ అన్నాడు.

"కడచిన కొద్దిమాసాలలోను, మనదేశం అనేక కష్టనష్టములు గడిచింది. ఇంకా బ్రహ్మాండమైన సమస్యల నెన్నో మనం యెదుర్కోవలసి వుంది. ఒకవైపున దేశీయ ఆర్థికస్థితి రోజురోజూ బాగా క్షీణిస్తున్నది. ఉత్పత్తి న్యాయంగా పంపిణీకావాలని మనం అంటున్నాం. ఈ సమస్యలనుగురించి మనంఆలోచించడం సముచితమే. ఈ పంపిణీసమస్య చాలా ముఖ్యమైనదే. అయితే పంపిణీ చేయడానికి కావలసినంత ఉత్పత్తి ఉండాలిగదా. కాబట్టి పంపిణీకి ముందు ఉత్పత్తిని పెంచడం సమస్యను మనం పరిష్కరించాలి.

ఉత్పత్తి ప్రధానవిషయం, అయితే దీనితో అవినాభావసంబంధం కలిగివున్నది పంపిణీసమస్య. ఉత్పత్తి చాలావిషయాలపై ఆధారపడిఉంది. వీటిని ఉత్పత్తిచేయాలనే అభిలాష మానసికతత్వం చాలా ముఖ్యమైనది. ఈమానసికతత్వంలేకపోతే ఉత్పత్తి తప్పని సరిగా పడిపోతుంది.

ఇప్పుడు ఉత్పత్తిక్షీణించడానికి చాలా కారణాలున్నాయి. ద్వితీయ ప్రపంచ సంగ్రామఫలితాలు, కాయికష్టం చేసిన ఫలితంగా కార్మికులలో పుట్టిన అలసట, దేశవిభజన కారణమైనరాజకీయాలు తారుమారుకావడం, మతికలహాలు మున్నగునవి. వీటన్నింటికంటే ప్రధానమైనది. తమ కృషికి సరియైన మూల్యం లభించడంలేదని కార్మికులు మనోవ్యథపడడం. మానసికంగా కార్మికులలో యీ అశాంతి ప్రబలడం ఉత్పత్తి హీనతకు ముఖ్య కారణం.

(2 వ పేజీ చూడుడు)

పర్షియా నూనెగనులపై అమెరికన్ల శోధన

సోవియట్ పత్రిక ప్రావ్దా వ్యాఖ్య

లండన్, డిసెంబరు 17: పర్షియన్ నూనెసంపద, మధ్యప్రాచ్యంలోని అమెరికన్ ప్రయోజనాల దృష్టిని బాగా ఆకర్షిస్తున్నదని సోవియట్ కమ్యూనిస్టు పత్రిక ప్రావ్దా వ్రాసినట్లు యివాళ మాస్కో రేడియో ప్రకటించింది. విదేశాలలోని అమెరికన్ వ్యాపారస్థులు, ఏజెంట్లు, పత్రికా విలేఖరులు, మధ్యయుగాలనాటి కట్టడాలను, తివాచీలనేతా శిల్పనైపుణ్యాంగల చక్కడాలను చూడడానికి పరిస్యాలలో సంచారంచేస్తారు. కాని పరిస్యాలో ప్రాచీన నాగరకతకు శిథిలాలుగావున్న వారి దృష్టినాకర్షించేది. మధ్యప్రాచ్యంలో నూనెగనులు ఎక్కడ, ఎన్ని ఉన్నాయి అనే విషయమే వీరిదృష్టి నాకర్షించేది. మధ్యప్రాచ్య దేశాల సంపద విషయమే తలుచుకొన్నంతమాత్రానే తాపత్రయపడుతున్నారు. మధ్యప్రాచ్యం నూనె వాసన వారికేమాత్రమూ చిత్తశాంతి నివ్వడంలేదు" అని ప్రావ్దా వ్రాసింది.

ప్రజాభిప్రాయంద్వారా కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి పాకిస్థాన్ షరతు

అబ్దుల్లా ప్రభుత్వం స్థానే ముందు ఒక తాటస్థ్య ప్రభుత్వాన్ని స్థాపించవలెనట

["ఆంధ్రపత్రిక" విలేఖరి]

న్యూఢిల్లీ, డిసెంబరు 17: ఉభయ అధినివేశ ప్రభుత్వ ప్రతినిధుల సమావేశం ఇక్కడ ప్రారంభం కాబోతున్నది. ప్రభుత్వ కార్యదర్శులు మాత్రమే ఇందులో పాల్గొంటారు. ఇప్పటికే పరిష్కారం కాకుండా మిగిలివున్న ఆర్థిక విషయాలనుగురించి వీరు చర్చిస్తారు. బ్యాంకులలో కాందిశీకులకు వున్న డబ్బు విషయాన్నీ, సేఫ్టీవాల్టులలో వున్న నగలు, నాణెముల సమస్యను, బ్యాంకు ప్యాన్‌బుక్కుల విషయాన్నీ, జీవిత భీమాకంపెనీల నిర్వహణను, ఉభయ అధినివేశాలలో మారిపోయిన ఉద్యోగుల పింఛన్ల బదలాయింపును, ప్రైవేట్ విద్యాసంస్థలకు, సంబంధించిన ఆస్తి పాస్తులనుగురించీ పరిశీలిస్తారు. విచారణలోవున్న ఖైదీల మార్కాన్నిగురించి కూడా చర్చిస్తారు. ఇండియా, పాకిస్థాన్

(2 వ పేజీ చూడుడు)

యూరప్‌కు అమెరికా ఆర్థిక సహాయం

వాషింగటన్, డిసెంబరు 17: ఆస్ట్రియా, ఫ్రాన్సు, ఇటలీదేశాలకు రక్షణ ఆర్థికసహాయం నిమిత్తం 509 మిలియన్ డాలర్ల మంజూరుకై ప్రతిపాదింపబడిన బిల్లును అమెరికన్ ప్రజాప్రతినిధి సభ ఆమోదించింది. జర్మనీ, జపాను కొరియాలలో అమెరికా ఆక్రమణఖర్చుల క్రింద 230 మిలియన్ డాలర్ల మొత్తాన్నిగూడా కాంగ్రెసు ఆమోదించింది. విరోపారక్షణ ఆర్థిక సహాయానికి సంబంధించిన బిల్లుపై ట్రూమన్ అధ్యక్షుడు యిచ్చిన సందేశాలు పెట్టాడు. మొత్తం 509 మిలియన్ డాలర్లలో, 150 మిలియన్ డాలర్లు వెంటనే ఫ్రాన్సు, ఇటలీ, ఆస్ట్రియాలకు లభిస్తాయి.

మొదటిబిల్లులో, ఫ్రాన్సు, ఇటలీ, ఆస్ట్రియా దేశాలకు నాలుగు ఆర్థికసహాయంక్రింద 597 మిలియన్ డాలర్లు మంజూరుకావాలని సూచింపబడింది. కాని కాంగ్రెసు అప్రోప్రియేషన్ కమిటీవారు యీ మొత్తంలో 83 మిలియన్ డాలర్లు తగ్గించాలని కాంగ్రెసుకు శిఫార్సుచేశారు. కాంగ్రెసు ఈ శిఫార్సును అంగీకరించడం మూలంగా 597 మిలియన్ డాలర్లు 50 మిలియన్ డాలర్లకు తగ్గింపబడ్డాయి.

గంటల పంచాంగం

నర్వజిత్ సం॥ మార్గశిర శు॥ షష్ఠి 1947 నం॥ డిసెం॥ 19 శుక్రవారం

శు॥ షష్ఠి ప 8-18 శత సా 5.50 తర్వాం రా 12-52 ల 2-38 కు.

శు॥ సప్తమి డిసెం॥ 20 శనివారం శ॥ సప్తమి స 10-26 పూర్వా రా 8-13 కు.

ఆంధ్రపత్రిక

నర్వజిత్ సం॥ మార్గశిర శు॥ షష్ఠి శుక్రవారము

రెవెన్యూ మంత్రుల నిర్ణయము

కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శంకరరావు దేవ్‌గారి ఆదేశమున సమావేశమైన రెవెన్యూ మంత్రుల సభ ముగిసినది. జమీందారీ రద్దుకు ఆయా రాష్ట్రప్రభుత్వములు అవలంబించదలచిన పద్ధతుల నన్నిటినీ సమన్వయపరచి ఏకముఖమున పెట్టుటకు ఈ సమావేశ మేర్పరుపబడెను. రెండురోజులు చర్చించి, రాష్ట్రముల పరిస్థితులన్నీ ఒకే విధముగ లేని కారణమున, జమీందారీల కిచ్చు పరిహారమును ఒకే పద్ధతిని నిర్ణయించుటకు సాధ్యము కాదనిలభిప్రాయపడిరి. అందువల్ల స్థానిక అభిప్రాయమును దృష్టియందుంచుకొని, ప్రతి రాష్ట్ర ప్రభుత్వము తలపెట్టిన విధానమును దాని గుణదోషములను బట్టి పరిశీలించవలసి యుండునని తీర్మానించుకొనిరి. ఇది సహేతుకమైన నిర్ణయము. ఈ మంత్రుల సభ గుర్తించినట్లు ఒక రాష్ట్ర పర్మెనెంటు సెటిల్‌మెంటుకు, మరొక రాష్ట్ర సెటిల్‌మెంటుకు విశేష తారతమ్యమున్నది కాబట్టి వాటిని దృష్టియందుంచుకొని పరిహారము నిర్ణయించవలసి యున్నది. అయితే "స్థానిక అభిప్రాయమును" గమనించవలెనని కూడ సూచించియుండిరి. ఈ సూచనను కొంత విస్పష్టముచేసిన బాగుండెడిది. జమీందారులకు ఇవ్వదలచిన పరిహార ప్రమాణమునుగురించి, ముఖ్యముగ ఈనాందారుల హక్కును గురించి ఈ రాష్ట్రములో తీవ్ర అభిప్రాయభేదము లున్నవి. జమీందారీల రద్దుకు అంగీకరించిన వారుకూడ ఈనాములరద్దుకు తీవ్ర ప్రాతికూల్యమును చూపుచున్నారు. ఈనాములు జమీందారీలవంటివి కావని వాదింపబడుచున్నది. ఆ వాదమును అంగీకరింపని రెవెన్యూమంత్రి కళా వెంకటరావుగారుకూడ చివరకు స్వంత సాగుచేసి కొనుచున్న ఈనాందారులకు భూమిహక్కును ఇచ్చుటకు చివరకు అంగీకరించిరి. దేవాదాయ ధర్మాదాయ ఈనాములకు ఇప్పుడున్న ఆదాయములు తగ్గకుండాపరిహార మిచ్చెదమనిరి. అంతేకాక క్విట్ రెంటు ఈనాములను అసలుబిల్లునుండితొలగించెదమనిరి. అంతకు మునుపే తమ పట్టును సడలింపలేదు ఈనాములన్నిటినీ ముఖ్యముగా వ్యక్తిగతమైనవాటిని, బిల్లునుండి తొలగించవలెనను అభిప్రాయమునకు బలమేర్పడుచున్నది. కాబట్టి ఈ విషయమున స్థానికాభిప్రాయమును ఎంతవరకు గమనించవలెనని మంత్రులకు సూచన చేయబడినదో తెలియదు. అది తెలిసికొనుటకు అనేకులు ఆతురతతో నుండెదరు.

అన్ని రాష్ట్రములకు ఒకే విధానమును అమలుపరుప వీలు లేదనిరిగాని ఆ రాష్ట్ర ప్రభుత్వములు తలపెట్టిన బిల్లు గుణదోషమును, నిర్ణయించు అంత్యాధికారమును రాష్ట్ర మంత్రివర్గములకు వదలినట్లు లేదు. అది కాంగ్రెసు కార్యవర్గమునకే వదలినట్లున్నది. జమీందారీ విధాన రద్దువలన ఎంత వ్యయము అగునదీ తెలియజేయుచూ అ. భా. కాం. సంఘ కార్యాలయమునకు, భారత ప్రభుత్వ ఆర్థికశాఖవారికి నివేదికలను సమర్పించవలసినదని, చెప్పుటవల్లకూడ అది ధ్రువపడుచున్నది. ఆ నివేదికలు లభ్యమైన తరువాత, తమ అంత్యాభిప్రాయమును రాష్ట్రమంత్రులకు తెలియజేయుదురని అనుకొనవలసి వచ్చుచున్నది. అప్పటివరకు పరిస్థితి సంధిగ్ధముగనే యుండి, ఇపుడు కాంగ్రెసు శాసనసభా పార్టీయందు చెలరేగుచున్న నానాదములు, నిందలు సాగుచునే యుండగలవు. కాంగ్రెసు కార్యదర్శి కనుక, అధిష్ఠానవర్గ వైఖరిని సత్వరముగ తెలిపిన బిల్లు త్వరగ శాసనమగుటకు, జమీందారీ ప్రాంతములందున్న అనిశ్చయ స్థితి తొలగుటకు ఉపకరించును ప్రస్తుత మక్కడనున్న స్థితి అటు జమీందారులకు, ఇటు రైతులకు కూడ రుచికరముగ లేదు.

జమీందారీల రద్దు తదనంతరము, భూమి విధానమునందు సంస్కరణలను తెచ్చుట గురించి రెవెన్యూమంత్రుల సభ చర్చించుట అతి సంతృప్తికరమైనది. ఆ సమస్యతో పోల్చిచూచి జమీందారీల రద్దు అతి స్వల్పమైన సంస్కరణ అని చెప్పవచ్చును. చేయవలసినదంతయు ఈ భూ విధాన సంస్కరణము నందే యున్నది. రాష్ట్రములందు పరిస్థితులను పరిశీలించి, సంస్కరణలను సూచించుటకు కాంగ్రెసు అధ్యక్షుడు ఒక కమిటీని నియమించవలెనను నిర్ణయము సర్వత్ర హర్షింపబడును. వ్యవసాయక సమస్యలమెడ కాంగ్రెసు అభిమానమును శ్రద్ధను ఎవరు శంకింపకపోయినప్పటికీ చూపవలసినంత ఆతురత చూపుటలేదని కొందరు విమర్శించిరి. మొన్న పండిత నెహ్రూ అది నిజముకాదనెను. ఢిల్లీ నిర్ణయము నెహ్రూ ఉద్ఘాటనను ధ్రువపరచుచున్నది.

జీవితావసరముల ఉత్పత్తిని అధికముచేయుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు పథకములు నిర్మించి వాటిని అమలుజరుపుటకు ప్రయత్నములు చేయుచున్నవి. భూ విధాన సంస్కరణ సమస్యను, ఉత్పత్తి అధికముచేయవలసిన పథకములతో సరిసమాన ప్రాధాన్యతతో చూడవలెను. ఆహారధాన్య ఉత్పత్తి అధికము కావలెననిన భూమి విధానము సంస్కరణ చెందవలెను వ్యవసాయదారునిస్థితి అభివృద్ధి చెందుట, పంట ఎక్కువగుట అనులు జరుపదలచిన సంస్కరణలకు ప్రధాన లక్ష్యములుగ నుండవలెను. వ్యవసాయమును సహకారపద్ధతిని చేయించినా, స్వయంపోషకముగా నుండుటకు విస్తీర్ణ నిష్ఠయ సూత్రమును అమలుబరచినా, డా॥ రాజేంద్ర ప్రసాదుగారనినట్లు, దేశ ఆహార పరిస్థితిని తొలగించని పథకములో, సంస్కరణలన్నీ నిష్ప్రయోజనము కాగలవు

ఎస్. టి. ఓ. ల సమ్మె

రాజీప్రయత్నం విఫలమగుట

మదరాసు, డిశంబరు 18: నానుగజిలెడు ఆఫీసరులసంఘం సమ్మెగూర్చి ప్రభుత్వంతో రాయబారములు విఫలమయినట్లు నిన్నరాత్రి మదరాసు షెరీఫ్ రామస్వామినాయుడుగారు ప్రకటించిరి. సంఘాధ్యక్షులు జగదీశయ్యరుగారు, సమ్మె కొనసాగునని, సభలుచేసి నిషేధాజ్ఞను 21 వ తేదీన తాను ఉల్లంఘింతునని ప్రకటించిరి. ఉద్యోగస్తులకోర్కె లీడేరువరకు సమ్మె ఉపసంహరింపబడదని, అందరు ఐకమత్యంతోనుండమని, జగదీశయ్యరుగారు నిన్నసాయంకాలం సంఘభవనం ఎదుట చేరినవారికి తెలిపిరి. రాజీ ప్రయత్నములు చేసిన రామస్వామినాయుడుగారు, ప్రధానితోను మంత్రిత్వ కృతవ్యలంతోను 3 గంటలసేపు చర్చించితిమనియు. డిశంబరు 14 తేదీ ప్రకటనకు మించి ఏమి చేయజాలమని ప్రభుత్వం చెప్పిరనియు, తెలిపిరి. ఈ మూడురోజులు సమ్మెచేసిన వారిని అందుకుగాను శిక్షింపమని ప్రభుత్వంవారు హామీయిచ్చి, త్వరలో వారి యిబ్బందులగూర్చి విచారింతుమంటేచాలు సమ్మె ముగించెదమని సంఘాధ్యక్షుని తరపున ప్రధానికి చెప్పినా వారంగీకరించలేదని, పగసాధించే ఉద్దేశ్యం ప్రభుత్వానికిలేదని మాత్రం చెప్పిరని, అందుచే రాజీకుదరలేదని షెరీఫ్‌గారు ప్రకటించిరి.

నగరములో చాలాఆఫీసులలో సమ్మె పరిస్థితి మామూలుగానే యున్నది. పికెటింగ్‌గాని, ప్రచారముగాని ఎక్కువగా జరగక పోవుటవల్లనూ, కొన్ని కొన్ని రాజకీయ సంస్థలు వ్యతిరేక ప్రచారము చేయుటవల్లనూ, చెదురుగా కొందరు యస్. జి. ఓ. లు ఆఫీసులకు వెళ్ళుచున్నారు. వీరి సంఖ్యను వేళ్ళపై లెక్కబెట్టరచ్చును. కొన్ని కొన్ని ఆఫీసులలో ఏవిధమైన మార్పుగూ ఇంతవరకూ లేదు. కలెక్టరేట్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ లోకల్ బోర్డ్స్, తాలూకా ఆఫీసులు, టెక్స్‌టైల్ ఆఫీస్, ఎక్సైజ్ ఆఫీస్, గవర్నమెంట్ ప్రెస్ మొదలుగాగల ఆఫీసులలో సమ్మె ప్రారంభదినమునాటి పరిస్థితికి మించి ఏమియు మార్పులేదు. ఒక్క హైకోర్టులోమాత్రం దాదాపు సగముమంది హాజరయిరి. హాజరుకాని మూడు దినములను కాజువల్ లీవ్ క్రింద జమకట్టెదమనీ వీరికి అధికారులు చెప్పిరి.

"ప్రభుత్వంవారు ఈయస్. జి. ఓల సమ్మె లోపల తత్వములను జొప్పించి, సమ్మెను భగ్నంచేసి, కొందరు యస్. జి. ఓ. లను శిక్షించి, విజయం సాధింపవలెనని చూచుచున్నారు. ఈజిన్నా యెత్తులకు యెవరునూ లొంగరు. మాలో రెండుపార్టులుమాత్రమే ఉన్నారు. బలహీనులు, బలవంతులు. బలహీనులు ఆఫీసులకు వెళ్ళుచున్నారు. బలవంతులు వెళ్లరు. అంతియేకాని, మాకోర్కెలలో భేదములు లేవు. ఈ కులపుకక్షులు ప్రభుత్వమునకే గాని, బీద యస్.జి.ఓ.లకు ఈ కక్షులతో నిమిత్తములేదు" అని కలెక్టరేట్‌లో ఒక యస్.జి.ఓ. మా విలేఖరితో చెప్పెను. ప్రభుత్వమువారు, రాజకీయ నాయకుల మద్దతుతో పన్నుచున్న ఈకులపుకుట్రను, యస్.జి.ఓ. లందరునూ తీవ్రముగా నిరసించుచున్నారు.

కొందరు కార్మికనాయకులు ప్రభుత్వమువారితో యస్.జి.ఓ. ల విషయమై సంప్రదించుటకు పోయి, ఈ కులపు రాజకీయములు వినలేక, చెవులు మూసుకొని బయటకువచ్చివేయుచున్నారు. కుల, మత కక్షలు లేకుండా జీవనము సాగింప వీలు కలిగించుటకు బదులు, కాంగ్రెస్ ప్రభుత్వమువారు ముస్లింలీగ్ ఎత్తులు వేయుటను, కాంగ్రెసేతర రాజకీయ పార్టీలవారు తమ బలమును అభివృద్ధిచేసికొనుటకై వినియోగించుకొనుటకు విజయవంతముగానే పూనుకున్నట్లు చాలామంది యస్. జి. ఓలతో మా విలేఖరి జరిపినసంభాషణలవల్ల తేలినది.

ఒక ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకుడు, ప్రధానిని యీ సమ్మె విషయమై దర్శింపగా, ఇందులో నీకేమి సంబంధము అని అడిగినట. రెండు మూడు రోజులలో ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ వారే సమ్మెను నడుపుకొనుటకు పూనుకొనెదరని విశ్వసనీయముగా తెలియుచున్నది.

చిపాకులోని ఆఫీసులలో సమ్మెస్థితి యీదినం నాల్గవరోజునకూడా చాలా వరకు మామూలుగానే యున్నది. సివిల్ సప్లయిస్ ఆఫీసులలో పదునైదుమందిమాత్రం పనిచేస్తున్నారు. రివిన్యూబోర్డు పి. డబ్ల్యూడిలో కొద్దిమంది యీదినం ఎక్కువగా వచ్చినట్లు తెలుస్తున్నది. రివిన్యూ బోర్డులో గిల మొత్తం 150 మందిలో 43 మంది యీనాటికి పనికి వచ్చినట్లు సాయంత్రమే తెలిపెను.

మరోజుకూడా కర్ఫ్యూకి రానివారం పరిస్థితి సమ్మెవారందరినుండి పచ్చి వ్యతిరేకతను ఎందుకు చేయరాదో తెలుపుటకేనని కలవాయిష్ కోరుకు పోకిట్టినోటీసులు జారీచేయుచున్నారని కూడా రిపు వ్రాయగా కార్యదర్శి తెలిపెనాడు. ఆఫీసులలో 21 మంది కొత్తివారు పని చేస్తున్నారు. కొత్తగా నియమితులైన వారిలో సయితం 4 గురు గ్రేడ్ హోజరైనారు కృషకసాయ ఆఫీసులలో మొత్తం 185 మంది లో 5 గురు మాత్రమే పనికి హాజరైయున్నారు. ప 8 శ్రమల ఆఫీసునందు 190 మందిలో నుమారు 15 గురు హాజరైనారు. కార్మిక శాఖలో నల 45 గురిలో 20 మంది పనిచేస్తున్నారు.

పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలు ఆఫీసు కమిషనరు ఆఫీసు కలెక్టరు ఆఫీసులలో సమ్మె మామూలుగా సాగుచున్నది.

పోలీసులు లారీలలో అన్ని ఆఫీసులవద్ద కాపలా కాస్తున్నారు. వారిలో మలబారు స్పెషల్ పోలీసులుకూడా కలరు.

సెక్షన్ 144 ఉల్లంఘనము

పబ్లిక్ హెల్త్రుశాఖ అప్పర్ డివిజన్ గుమాస్తా శ్రీ వెంకటరత్నంగారు ఈ దినం సాయంత్రం యస్. జి. ఓలసమ్మెగూర్చి ఉపన్యసించి సెక్షను 144 నిషేధాజ్ఞను ఉల్లంఘిస్తారని తెలుస్తున్నది.

ప్రభుత్వ వైఖరి

మదరాసు ప్రభుత్వంవారు ఎస్. జి. ఓ. ల సమ్మె ముగిసినట్లు ప్రకటిస్తే గాని వారియిబ్బందులగూర్చి ఆలోచింపలేమండని తెల్పుచున్నారు. ఎస్. జి. ఓ. సంఘంవారు సమ్మెచేసినందుకు శిక్షింపరాదని రాయబారుల ద్వారా కోరగా, ప్రభుత్వం కక్షసాధింపదని మాత్రం హామీ యిచ్చెనని, యిపుడు క్రొత్తగ చేర్చు కుంటున్న గుమాస్తాలు మాత్రం తొలగింపబడరని, ఒక మంత్రిగారు తెలిపిరి.

కాశ్మీరు

(1-వ పేజీ తరువాయి)

ప్రధానులు నెహ్రూ, లియాకత్ అలీఖాన్ల మధ్య గతవారం కుదిరిన ఒడంబడిక ఉభయ అధినివేశ ప్రభుత్వాలలో సామరస్య, స్నేహభావాలను కలిగించిన మాట వాస్తవం. ఇప్పుడు ఢిల్లీలో జరగబోతున్న సంప్రతింపులు కూడా ఫలోన్ముఖం కావడానికి ఈ స్నేహభావం ఉపయోగపడవచ్చు. రేపు ఢిల్లీ చర్చల ఫలితంగా జరిగే నిర్ణయాలను సంయుక్తరక్షణ సంఘం ఆమోదాన్ని పొంది ధృవపడవలసివుంటుంది. సంయుక్తరక్షణ సంఘసమావేశం ఢిల్లీలోనే డిసెంబరు 22 వ తేదీన జరుగుతుంది. అప్పుడు ప్రధానంగా చర్చకు వచ్చేది కాశ్మీర్ సమస్యే. కాశ్మీర్ సంస్థానాన్ని హిందూముస్లిం ప్రాంతాలగావిభజించడానికి పిల్లేదని నెహ్రూప్రభుత్వం అభిప్రాయపడుతున్నట్లు వార్తలు వస్తున్నవి. ప్రజాభిప్రాయంద్వారా కాశ్మీరు సమస్యనుపరిష్కరించడం అవసరమన్న ప్రతిపాదనకు పాకిస్తాన్ ఒప్పుకున్నట్లు కనిపించదు. ప్రస్తుతం పనిచేస్తున్న షేక్ అబ్దుల్లా ప్రభుత్వం స్థానే తాటస్థ్య ప్రభుత్వాన్ని ముందుగా స్థాపించినట్లయితే, ఆపిమ్మట ప్రజాభిప్రాయాన్ని తీసుకోడానికి తాము సమ్మతిస్తామని పాకిస్తాన్ వాదిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ ప్రతిపాదన నెహ్రూ ప్రభుత్వానికి ఏమాత్రం నచ్చడంలేదు. కాశ్మీర్ ప్రతిష్టంభనా పరిష్కారానికి మరొకమార్గం లభ్యంకావచ్చునని ఇక్కడ అభిజ్ఞులు భావిస్తున్నారు.

షేక్ అబ్దుల్లా ప్రకటన

శ్రీనగర్, డిసంబరు 17: "భారతదేశ విభజనకు దారితీసిన ఆనాటి భావసంఘర్షణ, పరస్పర విరుద్ధ సిద్ధాంతాలమధ్య యీనాడు ప్రజ్వలించిన యుద్ధం కాశ్మీర్ గడ్డపై యిప్పుడు సాగుచున్నది." అని కాశ్మీర్ ప్రజానాయకుడు షేక్ మహమ్మద్ అబ్దుల్లా, కడచిన సాయంత్రం నాటిక సంఘంవారిచ్చిన స్వాగత పత్రానికి సమాధానంగా ఉపన్యసిస్తు అన్నాడు.

"ద్విజాతి సిద్ధాంతం యావత్తు దేశాన్ని విమకలుషితం చేసింది. తమ సిద్ధాంతంలోని ఔచిత్యాన్ని యేదో కాశ్మీర్ ప్రజలకు నచ్చచెప్పి, తమవైపు మరల్చుకోలేక పశుబల ప్రయోగంతో కాశ్మీర్ ప్రజలు తమవశం చేసుకోవాలని నిశ్చయించి కాశ్మీర్‌పై దాడి ప్రారంభించారు. ఈ దండయాత్ర ఫలితంగా మనం చాలాఅవస్థపడ్డాము. కాని యీ అవస్థ తాత్కాలికమైనదే. మంచిరోజులు మనకు ముందున్నాయి. సార్థవాహుల వ్యాపారంపైన విలాసవస్తువులు ఎగుమతిపైనా యిన్నాళ్ళు జట్టు కాశ్మీర్ ఆర్థికంగా ఆధారపడిఉంది. ఆర్థికంగా రాజకీయంగా మనకు మంచి భవిష్యత్తును రేపే అధినివేశంలో ఉంటుందో ఆ అధినివేశంలోనే మనంచేరుతాము" అని అబ్దుల్లా అన్నాడు. అబ్దుల్లా 21 వ తేదీన ఢిల్లీకి వెడుతున్నాడు.

జమీందారులకు పరిహారం

(1-వ పేజీ తరువాయి)

వసాయ, ఆహారశాఖా మంత్రి, కాంగ్రెస్ అధ్యక్షుడు అయిన డా॥ రాజేంద్రప్రసాద్‌గారు అధ్యక్షత వహించారు. సమావేశాన్ని ప్రారంభిస్తూ డా॥ రాజేంద్రప్రసాద్‌గారు ఇలా ప్రకటించారు: మధ్యవర్తుల కు సబులేన, న్యాయమైన పరిహారం ఇచ్చి అధ్యక్షత్వ రద్దు చేయాలి. ఆవిధంగా అధ్యక్షత్వ రద్దు అంగీకరించి, అధ్యక్షతి లేక్ర ప్రభుత్వాలపైనే పడినప్పుడు దాదాపుగా ఒకే పద్ధతిలో భూమి అమరకపు సంస్కరణలు జరిగేటట్లు రాష్ట్ర ప్రభుత్వాలు చూడాలి. కౌలుదారుల స్థితిని చక్కబరచడమే ఈ సంస్కరణల ప్రధాన లక్ష్యంగా వుండాలి. అందు కనేకచర్యలు తీసుకొనవలసిఉంటుంది. సామాన్యంగా కనుతాల కనిష్ట ప్రమాణం ఎంత ఉండాలనేది ఒకటి నిర్ణయం కావాలి. దాన్ని అనుసరించి భూమి పునః పంపకం జరగాలి. ఇది భారీ ఎత్తున జరగవలసిన పని. సహకార సాగు పద్ధతిని అమలు పర్చడం గురించి ఆలోచించవలసి ఉంటుంది. సాగుబడి సమర్థంగా జరిగేటట్లు ఫలసాయం బాగా వృద్ధి అయ్యేటట్లు చూడాల్సి ఉంటుంది. ఈ ఆభరు విషయం, తీవ్ర ఆహార కొరత ఏర్పడిన ప్రస్తుత పరిస్థితుల్లో అత్యంత ప్రధానమైందని చెప్పాలి. ఈ ప్రయోజనాన్ని సాధింపలేని పథకం చానికదే నిరర్థకమని ప్రకటించుకుంటుంది."

ఈ సమావేశానికి ఒక్క ఒరిస్సా రాష్ట్రం నుండి తప్ప, మిగతా అన్ని రాష్ట్రాల రివెన్యూ మంత్రులు హాజరైనారు. బొంబాయి నుండి మాత్రం రివెన్యూ మంత్రికి బదులు ఆయన పార్లమెంటరీ కార్యదర్శి హాజరైనాడు.

మౌలానాఆజాద్, ఆచార్య కృపలానీ, శంకర్‌రావ్ దేవ్, ఆచార్య జుగల్‌కిశోర్, గాట్లు కూడా సమావేశానికి హాజరైనారు.

నెహ్రూ విజ్ఞప్తి

(1-వ పేజీ తరువాయి)

ఎక్కడలేని ఉపద్రవాలు తమ్మెయెదురు అంటున్నాయని, కార్మికులు తమ భర్తాన్ని నిర్వహించడం లేదని, సమ్మెచేస్తామని సర్వదా బెదిరిస్తూ ఉత్పత్తి పడిపోయేటట్లు చేస్తున్నారని పారిశ్రామిక యజమానులు వ్యథపడుతున్నారు. దీన్నిబట్టిచూస్తే యజమానులు, శ్రామికులు పరస్పర విశ్వాసం యేమాత్రమూ లేకుండానేగాక పరస్పర శత్రుత్వంతోటే వారివారి సాధకబాధకాల పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారు. ఈగడ్డు స్థితిని మనం గడిచి గట్టెక్కడ మెలా? దేశం యెదుర్కొంటున్న కొన్ని యిబ్బందులను అవకాశంగా వినియోగించుకొని సమ్మెలద్వారా, పని ఆగవేయడం లేక మందగింపచేయడంద్వారా స్వభావాన్ని పొందాలనే స్వభావం కార్మిక లోకంలో కార్మిక వర్గాలలో యేర్పడింది. కార్మికులు యిలాంటి స్వభావాన్ని అలవర్చుకోవడం దేశంపైన దెబ్బతీయడమే. ఇలాంటి స్థితే ఏర్పడితే, ప్రజాసానుభూతి నికార్మికులు కోల్పోతారు. అన్ని రకాల వస్తువులను అత్యధికంగా ఉత్పత్తి చేసే దేశానికి అధిక సంపదచేకూరగలదు. భారీ యెత్తున ఉత్పత్తి కావడమే చాలా అవసరమని నిస్సంశయంగానే నభిప్రాయపడుతున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో చిన్నచిన్న పరిశ్రమలకు యెక్కువగా ప్రోత్సాహమివ్వడం అవసరం.

ప్రమాదావస్థలో యీ ప్రపంచ శాంతి యెంతకాలం మనగలుగుతుందో యెవరూ చెప్పలేరు. ఇది యేక్షణంలో నైనా, విచ్ఛిన్నంగావచ్చు. ఏక్షణమైనా అవసరం లేదు, బహుశా కొద్ది కాలంలోనే యిది సంభవంకావచ్చు. ఇది సంభవించక పూర్వమే ఆర్థికంగా ఇండియాను సుస్థిరం చేసి, తగినంత రక్షణ బలగాన్ని చేకూర్చుకోకపోతే, యీ ప్రమాదాన్ని మనమెలా ఎదుర్కోగలం? రక్షణఅంటే యీరోజుల్లో, సైన్యాలు, నౌకాదళం, విమానదళాలుమాత్రమేకాదు. ఇంతకన్నా ఎక్కువైన విషయాలెన్నో రక్షణ అర్థంలోకి వస్తాయి. నిర్బంధసైనికశిక్షణ యివ్వాలని ప్రజలటున్నారు. ప్రజలకు క్రమశిక్షణైనా అలవడుతుందనే భావంతో, యీనిర్బంధసైనిక శిక్షణకు నేను సుముఖంగానే ఉన్నాను. రక్షణదృష్ట్యామాత్రమే కాక, ఆయుధసామగ్రి, తదితరవస్తు సంపదకావలసినంతగా ఉత్పత్తిగాకపోతే యీనిర్బంధసైనికశిక్షణ యెందుకూ పనికిరానిదే అవుతుంది. పారిశ్రామికంగా మనం బలవంతులంగావాలి; అప్పుడు ఎంతసైన్యాన్నైనా ఎంత విమానబలగాన్ని నౌకాదళాన్నైనా బహుళ్వల్పవ్యయవధిలో నిర్మించగలుగుతాం.

పారిశ్రామిక యజమానివర్గాన్నిగురించి చూస్తే కడచిన కొద్దికాలంగా యీ వర్గానికి చెందిన కొంతమంది యజమానులు సరిగా ప్రవర్తించడంలేదు. నిజానికి వీరు చాలా అవినీతిగా అమానుషంగా ప్రవర్తించారు. ఎంతసేపూస్వార్థలాభం విషయమేగాని యితరవిషయం వీరు పట్టించుకోలేదు. ఇండియాలో పన్నులభారం యింత అధికంగా ఉన్నప్పటికి దేశీయ సంపదఅంతా కొంతవ్యక్తుల ముఠాలచేతుల్లో యెలా ప్రోగవడుతుందో నేనింకా తెల్సుకోవాల్సి ఉంది. జాతిని, దేశాన్నిదోచుకొని, లజ్జావిహీనంగా యీ డబ్బు ప్రోగు చేసుకుంటున్నవారిని బయటపడ లాగడానికి ఒక యంత్రాన్ని మేము యేర్పాటుచే యాల్సి ఉంది.

దేశపరిశ్రమల అభివృద్ధికి ఢిల్లీ సమావేశసూచనలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 17: పారిశ్రామిక సమావేశం ఈవేళ, దేశీయపరిశ్రమలను అభివృద్ధిచేసే విషయంలో ప్రభుత్వానికి కొన్ని సూచనలుచేస్తూ ఒక సమగ్రతీర్మానాన్ని ఆమోదించింది. బొగ్గు మొదలైన ఖనిజాల ఉత్పత్తిని సాధ్యమైనంతవరకూ పెంచడానికీ, కర్మాగారాలూ, ఫ్యాక్టరీలూ వాటి శక్తికి అందినంతవరకూ ఉత్పత్తిని పెంచే ఏర్పాటు చేయడానికి, ఫ్యాక్టరీలఉత్పత్తిశక్తిని పెంచే సదుపాయాలు కలుగచేయడానికీ సమావేశం కొన్ని సూచనలను చేసింది. పరిశ్రమలకు అవసరమయిన ముడిపదార్థాల ఉత్పత్తి, పంపకాలు సక్రమంగా జరిగేట్లు చూడమనీ, ప్రస్తుతం మనకు లోటుగావున్న ఉక్కు, కాస్టిక్‌సోడా మొదలైన పరిశ్రమలకు ప్రత్యేక సహాయంచేయమనీ, విదేశద్రవ్య మారకంలో ఇబ్బందులను తొలగించి సాధ్యమైనంతత్వరలో మన ప్రజలకు సాంకేతిక శిక్షణ ఇచ్చేఏర్పాట్లు చేయమనీ సమావేశం హెచ్చరించింది.

పరిశ్రమల్లో ప్రభుత్వం ఒక సక్రమమైన జాతీయవిధానాన్ని అనుసరించి నిర్ణీతపథకాలప్రకారం, కొన్నిలక్ష్యాలను దృష్టిలో పెట్టుకొనినడవవలసినదని సమావేశం హెచ్చరించింది. మోటార్లుమొదలైనవి నడిపేందుకు ఉపయోగించే పవర్ ఆల్కహాల్ (సారాయినుంచే తీస్తారు) ఉత్పత్తిని పెంచవలసినదని డా॥ బి. సి. రాయ్ చేసిన ప్రతిపాదనను సమావేశం ఆమోదించింది.

తాతా తీర్మానం

సత్వర పారిశ్రామికాభివృద్ధికై ప్రభుత్వం ఈకింది పనులను తక్షణం చేయాలని జె. ఆర్. డి. తాతా ప్రతిపాదించిన తీర్మానాన్ని సమావేశం ఆమోదించింది.

(1) ఏడాదికి 40 లక్షల టన్నుల బొగ్గు ఎక్కువగా ఉపయోగానికి వచ్చేటట్లు ప్రభుత్వం చూడాలి (2) పరిశ్రమలకు అవసరమయిన రవాణా సౌకర్యాల నన్నిటినీ సాధ్యమైనంతవరకూ అభివృద్ధి చేయాలి, (3) అత్యవసరమైన పారిశ్రామిక ముడిపదార్థాల ఉత్పత్తి, దిగుమతులకు ప్రత్యేక సాయం చేయాలి. (4) లోటుగావున్న ముడిపదార్థాలు సక్రమంగా వినియోగమయేట్లు చూసి ఉత్పత్తి పెరిగేట్లు సాయపడాలి. (5) కొత్తఉక్కు, సిమెంటు కర్మాగారాలను స్థాపించాలి. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రాలను సాధ్యమైనన్ని యెక్కువ స్థాపించాలి. (6) పారిశ్రామిక వ్యవహారాల్లో సలహాలు ఇచ్చేందుకు ఒక కేంద్రసలహాసంఘాన్ని మనపరిశ్రమల రక్షణకు అనుకూలంగా వుండేందుకు ఒక ప్రయారిటీబోర్డునూ, ఒక స్టాండింగ్ కమిటీనూ వెంటనే ఏర్పాటు చేయాలి.

ముడిపదార్థాలు దూబరాలేకుండా ఉపయోగానికి కొన్ని నిర్ణీత నిబంధనలను నియమించాలనీ, వాటి పంపకాన్ని నిర్ణయించే టప్పుడు వివిధరాష్ట్రాలు, సంస్థానాల ప్రభుత్వాలతోనూ, పారిశ్రామిక ప్రతినిధులతోనూ సంప్రదించాలని సమావేశం సూచించింది. విదేశ టెక్నీషియన్ల సాయం సంపాదించటానికి విదేశంలో ఉద్యోగులను నియమించాలనీ, మన దేశస్థులకు సాధ్యమైనంతత్వరలో శిక్షణ ఇచ్చే ఏర్పాట్లు చేయమనీ కూడా సూచించింది.

పరిశ్రమల జాతీయ విధానాన్నిగురించి పండిత కె. డి. మాలవ్యా, పవర్ ఆల్కహాలు, ఇతర రకాల సారాయి పరిశ్రమను ప్రోత్సహించే విషయమై డా॥ బి. సి. రాయ్, పరిశ్రమలకు అవసరమయే ముడిపదార్థాలమీద అమ్మకపుపన్ను లేకుండా చేసి, అవిషయంలో సంస్థానాల, రాష్ట్రాల ప్రభుత్వాలు సహకరించేట్లు చూడమని హెచ్. సీతారామరెడ్డి (మద్రాసు పరిశ్రమల మంత్రి), నిజాయితీ అయిన పారిశ్రామిక వివరాలను వెంటనే తయారుచేసే ఏర్పాట్లు చేయమని దాసప్పగార్లు ప్రతిపాదించారు.

రవాణామంత్రి ప్రసంగం

రవాణాశాఖా మంత్రి డా॥ జాన్ మత్తయ్ ఈ సమావేశంలో ప్రసంగిస్తూ, పరిశ్రమలకు రవాణా సౌకర్యాలు అవసరం కనుక, పారిశ్రామికులు రైల్వే వాగన్లను ఉపయోగించేటప్పుడు అనవసర కాలహరణం మొదలైనవి లేకుండాచేసి, ప్రభుత్వానికి తోడ్పడవలెనని విజ్ఞప్తిచేశాడు. కోస్తా రవాణాకు ఉపయోగించే పడవలు ఇప్పుడు తగినన్ని ఉన్నప్పటికీ, పడవల కంపెనీలు రైల్వేరేట్లన్నా చాల ఎక్కువగా ఉంచారనీ, అందువల్ల ఇదివరకు పడవలమీద జరిగే బొగ్గు అంతా రైళ్లమీదనే వెళ్లటంతో బొగ్గుగనులకు తగినన్ని వాగన్లు సప్లయి చేయలేకపోతున్నామనీ ఆయన అన్నాడు. ఈ ఇబ్బంది తొలగించే నిమిత్తం రైల్వే రవాణారేట్లను పెంచేవిషయమై (పడవ రేట్లతో సమానంగా) ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆయన తెలియచేశాడు.

అనవసరంగా చాలమంది రైల్వేవాగనను స్టేషనులో పడవేసివుంచటంవల్ల మిగిలిన పారిశ్రామికులకు వాగన్లు దొరకటం దుర్లభమయిపోతున్నదనీ, కొందరు స్థానిక అధికారులు పెనుగులేమానక ఉద్దేశంతో వాగన్లను చిరుకుపిండకుండా గిడంగుపరచి ఉపయోగిస్తున్నారని ఆయన విమర్శించాడు. ఈరుసలవాటు మాన్పేందుకు డెమురేజ్ చార్జీలను పెంచినంతమాత్రం సరిపోదు. ఇందుకు సంబంధించి ఒక సమగ్రపథకాన్ని ఏర్పరచవలెనని ఆయన అన్నాడు.

నెహ్రూ ఉపన్యాసం

ప్రధాని పండిత నెహ్రూ రేపు ఉదయం 10 గంటలకు సమావేశంలో ఉపన్యసిస్తాడు దానికి వివిధరాష్ట్రాల కార్మికమంత్రులూ హాజరవుతారు.

పెట్రోలు, కృత్రిమపెట్రోలు

సమావేశం ప్రభుత్వానికి ఈకింది సూచనలనుకూడా చేసింది:

(1) మనదేశం పెట్రోలుకు విదేశాలమీద ఎక్కువగా ఆధారపడుతున్నది అందుచేత మనదేశంలోనే అది దొరకకుండేదేమో పరిశోధించటానికి యెక్కువ శ్రద్ధ తీసుకోవాలి. బొగ్గులోనుంచి కృత్రిమ పెట్రోలును తయారుచేసేమార్గాలను ఇంకా పరిశోధించాలి. పెట్రోలులో కలపటానికి ఉపయోగించే పవర్ ఆల్కహాల్ ఉత్పత్తిని రక్షిస్తూ శాసనాల

పబ్లిక్ నోటీసు

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఎక్స్ఛేంజి కంట్రోలు

ఇటీవల ఇండియా ప్రభుత్వము, పాకిస్థాన్ ప్రభుత్వములమధ్య సంతకము చేయబడిన ఒప్పందపుక్రింద ప్రతిఅధిని వేళపు విదేశ మారకపు క్రెంటు రాబడులు (Current foreign exchange earnings) 1948 జనవరి 1-వ తేదీనుంచి విడివిడి అక్కౌంట్లలో ఉంచబడును. ఈ ఒడంబడికఫలితముగా ఒక అధినివేశములో ఉన్నవారు రెండవ అధినివేశములో నున్న బ్యాంకుల (విదేశమారకమున వ్యవహరించుట కధికారము పొందినవి) తో చేయు విదేశ మారకపు వ్యవహారములమీద కొన్ని నిబంధనల నేర్పరచవలసివచ్చినది.

కనుక ఎగుమతిదారులు తెలిసికొనవలసిన దేమనగా, 1948 జనవరి 1 వ తేదీ మొదలు ఇండియా రేవులనుంచి ఓడలపై ఎగుమతి చేయు సరుకుల విలువలు, ఆసరుకు లెక్కడనుంచి వచ్చినవి, ఎగుమతిదారు ఏ ప్రదేశపు వాస్తవ్యుడు అను నిమిత్తము లేకుండ, విదేశ మారకము చేయుట కధికారము పొందిన ఇండియాలోని బ్యాంకులలో నొకదానిద్వారా మాత్రమే వసూలు పొందవలెను. పాకిస్థాన్‌లో అధికారము పొందినవారి ద్వారా వసూలు పొందకూడదు. ఇదేవిధమున పాకిస్థాన్ రేవులనుంచి జరిగిన ఎగుమతుల విలువలు పాకిస్థాన్‌లో అధికారము పొందినవారి ద్వారా మాత్రమే వసూలు పొందవలెను. చిటగాంగ్ ద్వారా జరుగు ఎగుమతులకు, తమ ఎగుమతులకు పెట్టుబడిచేయుటకు పాకిస్థాన్‌లోని బ్యాంకులతో అవసరమగు ఏర్పాట్లుచేసికొన ఎగుమతిదార్లకు వ్యవధి నిచ్చుటకుగాను, ఇదివరకటివలెనే ఇకముందును ఒక నియమితకాలమువరకు కలకత్తాలోని బ్యాంకులు పెట్టుబడిచేయుచుండుటకు ప్రత్యేక సౌకర్యము లివ్వబడుచున్నవి.

దిగుమతిదార్లు తెలిసికొనవలసినదేమనగా, 1948 జనవరి 1-వ తేదీ మొదలు దిగుమతుల యొక్క చెల్లుబడులు, దిగుమతిచేయు సరుకులు తుది గమ్యస్థానముతోగాని, దిగుమతిదారుని నివాసస్థానముతోగాని నిమిత్తము లేకుండ, ఆసరుకులు దిగుమతిచేయబడిన రేవు ఏ అధినివేశములో నున్నదో ఆ అధినివేశములోని బ్యాంకుద్వారామాత్రమే చేయవలెను.

1948 జనవరి 1-వ తేదీ మొదలు ఇండియాలో విదేశమారకముచేయుట కధికారము పొందిన బ్యాంకులు విదేశమారకము (దిగుమతులకు చెల్లుబడులకు తప్ప ఇతర పనులకు ఇండియాలో నివసించుచున్నవారికిమాత్రమే అమ్ముటకు అనుమతింపబడును. ఇదేవిధముగ పాకిస్థాన్‌లోని బ్యాంకులు ఆ అధినివేశమున నివసించుచున్నవారికి మాత్రమే విదేశ మారకము అమ్మ ననుమతింపబడును.

ఇండియాలో గాని, పాకిస్థాన్‌లో గాని నివసించుచున్నవారిచే ఒక అధినివేశము నుంచి రెండవ అధినివేశమునకు రూపాయి ఫండ్లు బదిలీచేయుటకు ఈకొత్తఏర్పాటులో ఎట్టి నిర్బంధములేదు.

ఇండియానును పాకిస్థాన్‌కును వెలుపలనున్నవారు ఈ రెంటిలో దేనిలోనైనను నివశించుచున్నవారికి డబ్బు పంపునపుడు, అది ముట్టవలసినవారు యెచ్చట నివసించుచున్నారో ఆ ప్రదేశముల ఉన్న బ్యాంకుద్వారానే పంపవలెను. 1948 జనవరి 1-వ తేదీమొదలు ఇండియాలో విదేశ మారకము చేయుట కధికారముపొందిన బ్యాంకులు సముద్రపు వెలుపలనున్న బ్యాంకింగ్ కరెస్పాండెంట్లనుంచి డ్రాఫ్టులుగాని, టెలిగ్రాఫిక్ ట్రాన్సఫరులుగాని వచ్చినయెడల, అవి ముట్టవలసినవారు సదరు అధికారము పొందిన బ్యాంకు ఉన్న అధినివేశమునగాక రెండవ అధినివేశమున నివసించుచున్న వారైనచో, అట్టి డ్రాఫ్టులకుగాని, టెలిగ్రాఫిక్ ట్రాన్సఫరులకుగాని సొమ్ము చెల్లించుటకు అనుమతింపబడవు.

ఇండియాలో గాని పాకిస్థాన్‌లో గాని, ఎగుమతిదార్లు ఇదివరలో తమ సరకులకు ఎగుమతిచేసిన్న అధినివేశములోగాక రెండవ అధినివేశములో అధికారము పొందియున్న డీలర్లద్వారా తెరవబడిన రూపాయి లెటర్సు ఆఫ్ క్రెడిట్‌కింద గాని నేరుగాగాని చెల్లుబడి పొందియుండిన యెడల, ఎగుమతులు ఏప్రదేశమునుండి జరిగినవో ఆ ప్రదేశములోని బ్యాంకుల ద్వారా చెల్లుబడులకు ఏర్పాట్లు చేయవలెను.

బొంబాయి, 15-12-1947. } హెచ్. డి. కేలే, డెప్యూటీ కంట్రోలర్.

రావలెను

మద్రాసు రాజధానిలోని ఎస్టాబ్లిష్‌మెంట్లకు ఏజన్సీలకు, మెట్రిక్కులకు, ఇంటర్మీడియట్ మెట్రిక్కులకు కావలెను. ఈ క్రింది చిరునామాకు వ్రాయుడు.

THE APOLLO TRADING CORPORATION OF INDIA,
Roshanara Road, Delhi.

అశ్వగంధలేహ్యం (బంగారుచేర్చినది)

క్షయ, గుండెదడ, మేహము, నిస్సత్తువ, పాలు మాలిన్యసర్వరోగములహరించిధాతుపుష్టినిచ్చును. పౌను రు. 5/8/-లు.

ఏ. పి. ఆశ్రమం, చికాకోలు.



నిజాం సంస్థానకాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థగారు ఢిల్లీలో ప్రజాపరిషత్తు సభ్యులతో ఇష్టాగోష్ఠిగా ప్రసంగిస్తున్న దృశ్యం.

పాలస్తీనా విభజనను ఆరబ్ రాజ్యాలన్నీ ఏకమైనిలచి ప్రతిఘటిస్తవని హెచ్చరిక

ఆరబ్ లీగ్ యుద్ధసంఘ ప్రకటన

కెయిరో, డిశం 18 : ఇప్పటికి పదిరోజులనుంచీ రహస్య సంప్రతింపులు జరుపుతున్న ఆరబ్ లీగ్ యుద్ధనిర్ణయసంఘం, పాలస్తీనా విభజన పథకాన్ని నిర్మూలం చేయపోతున్నామని నిన్న నవాలుచేసింది. సమావేశం ఇంతటితో సమాప్తమైంది. ఇందులో ఈజిప్టు, ఇరాక్, సిరియా, లెబనాన్, ట్రాన్స్ జోర్డాన్, అరేబియా, యెమెన్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు. "ఈ విభజనపథకం పాత "క్రూసేడ్లు"ను తలతన్నేజాతి యుద్ధాలను రగుల్కొలిపింది. తరతరాలవరకూ ఇది సాగవచ్చును," అని ఈ సమావేశంలో పాల్గొన్న ప్రముఖ ఇరాక్ రాజకీయవేత్త నూరీ సయ్యద్ పాషా విలేఖరులకు తెలియచేశాడు.

సమావేశంలో పాల్గొన్న అరేబియా విదేశాంగమంత్రి, ఇరాక్, సిరియా, లెబనాన్‌ల ప్రధానులూ, ఈవేళ తమ రాజధానులకు ప్రయాణమవుతున్నారు.

లీగ్ కౌన్సిల్ ప్రకటన

ఆరబ్‌లీగ్ యుద్ధ నిర్ణయ సంఘం ఈ కింది విధంగా ప్రకటించింది :

"పాలస్తీనాలో రగుల్కొన్న ఈ యుద్ధాగ్నికి బాధ్యులు ఈ విభజన పథకాన్ని అమల్లోపెట్ట చూస్తున్నవారే, ఈ యుద్ధాగ్ని ఐక్యరాజ్యసమితే ప్రారంభించింది. విజాతీయులైన యూదులకు అరబ్‌భూమియైన పాలస్తీనాను చీల్చి భాగం ఇవ్వటానికి సమితి ప్రయత్నిస్తున్నది. ఈవిధంగా అరబ్ ప్రజల స్వయం నిర్ణయహక్కును భగ్నంచేసి, సమితి తాను స్వయంగా రచించిన ప్రజాభీకరణే భగ్నంచేసింది. ఈవిధంగా ఆత్మవంచన చేసుకుంటూ సమితి అరబ్ ప్రజల జీవిత హక్కునే భగ్నంచేసింది.

అరబ్‌ల నిశ్చయం

మా పాలస్తీనా అరబ్బుల రక్షణకై మా ఏడు అరబ్ రాజ్యాల్లోనూ ఆఖరు మనిషిలో ప్రాణం వున్నంతవరకూ పోరాడేందుకు నిశ్చయించుకున్నాము. వాస్తవ పరిస్థితులకూ, న్యాయానికీ, ధర్మానికీ విరుద్ధంగావున్న ఈవిభజన పథకాన్ని నిర్మూలించేవరకూ మేమూ నిద్రపోము.

అరబ్బులు తమ న్యాయమైన హక్కుల కొరకు పోరాడుతున్నారు. ఎటువంటి గొప్పబలం అయినా అరబ్బులను అణగలేదని ప్రపంచానికి ఇక తెలియవస్తుంది. పశుబలంద్వారా యూదులు పాలస్తీనాలో ఒక రాజ్యాన్ని నెలకొల్ప ప్రయత్నిస్తున్నారు. అరబ్ ప్రపంచమంతా ఈప్రయత్నాన్ని గుర్తించింది. మా ప్రజల ఆశయాలను అనుసరించి మా ఏడుదేశాలూ ఒక్కటై కలిసి ఆఖరివరకూ పోరాడుతాము.

అరబ్‌భూమి అయిన పాలస్తీనాలో అత్యంత సారవంతమైనవీ, ప్రకృతిసంపద కలవీఅయిన భాగాలను విభజనపథకం ద్వారా యూదులకు కట్టిపెట్టాలని సమితి ప్రయత్నిస్తున్నది. ఈ పథకం క్రిస్టియన్, ముస్లిమతాలకు చెందిన 5 లక్షల అరబ్బులను యూదు జోర్జన్యవాదులకు బలి ఇవ్వటానికి అంగీకరించింది. మాండేటరీప్రభుత్వం (బ్రిటిష్) అరబ్బులను నిరాయుధులుగా చేసి, యూదులకత్తులకు వారిని అప్పగించిన తరువాత ఈవిభజన ప్రసక్తి వచ్చింది. మా సోదరులను ఇటువంటి అక్రమం జరుగుతుండగా మేము చూస్తూ వూరుకోలేము."

అమెరికన్ ప్రజల సుముఖత?

అమెరికన్ ప్రజలు అరబ్బులకు సుముఖంగా మారుతున్నారని అరబ్ నాయకులకు నమ్మకంగా తెలియవచ్చింది. దీనినుసరించి అమెరికన్ ప్రభుత్వపు వైఖరిలోకూడా మార్పు రాకతప్పదని తెలుస్తున్నది. రష్యన్లు పాలస్తీనాలో సైతం వేసుకుని అరబ్ దేశాల్లోకూడా జొరబడతారని అరబ్ నాయకులు భయపడుతున్నారు.

పాలస్తీనా వివాదాన్ని భద్రతామండలికి ప్రతిపాదించాలని అరబ్‌లీగ్ నిర్ణయించకపోయినప్పటికీ, ఈ విషయాన్ని అంతర్జాతీయ న్యాయస్థానానికి ఉదహరించాలని ఒక అరబ్బేతర రాజ్యం ప్రతిపాదించవచ్చుననీ, అప్పుడది అన్యాయస్థానానికి వెళ్లే అవకాశంకూడా వున్నదని తెలుస్తున్నది.

ఇండియాలో ఆయుధాలు ?

ఇండియాలో ఆయుధాలను కొనటానికి ఒక ఉన్నత అరబ్ ఉద్యోగి బయలుదేరాడనీ, అదే పనిపై ఒక సైనికసంఘం యూరపుకు కూడా వెళ్లినదనీ, తెలుస్తున్నది.

యూదు విమర్శ

న్యూయార్కులో 'యూదు ఏజన్సీ' ప్రతినిధి మోషే సిర్టాక్ 'బ్రిటిష్ ప్రభుత్వం విభజన పథకానికి ఆటంకాలు కలగచేస్తున్నదని' ఆరోపించాడు. "మే 15 వ తేదీన తన మాండేటరీని వదులుకునేవరకూ కొత్త పరిపాలనా యంత్రాన్ని (సమితి అధ్యర్వాన) నెలకొల్ప నిచ్చేందుకు బ్రిటన్ నిరాకరించింది. దానివల్ల విభజన పథకానికి అంతరాయం కలుగుతున్నది. బ్రిటిషువారి కిందవున్న అరబ్ సైన్యాలు జులుమ్సాకరంగా ప్రవర్తిస్తున్నవి. అరబ్బులను బ్రిటిషువారు సమర్థిస్తున్నారు." అని అతడు ఆరోపించాడు.

అరబ్బులమీదా, త్వరలో వెళ్లిపోయేట్లు చేయటానికి బ్రిటిషు సైన్యాలమీదా పెద్ద ఎత్తుదాడులు సాగించబడినదని యూదు జోర్జన్యవాదులసంస్థ గ్రున్‌వాల్డ్ బ్యాయిమీ ఈ వేళ రేడియోలో యూదులను హెచ్చరించింది.

ఇండియా పాకిస్థాన్లలో బ్రిటిష్ స్మశానవాటికలు

న్యూఢిల్లీ, డిసెంబరు 17 : ఇండియా పాకిస్థాన్‌లలో ఉన్న బ్రిటిషు శ్మశానవాటికలను రక్షించుకొనే బాధ్యత వచ్చే సంవత్సరం ఏప్రిల్ నుండి బ్రిటిషు ప్రభుత్వమే వహిస్తుంది. భారత స్వాతంత్ర్య చట్టం ఆమోదింపబడేదానికి పూర్వం యీ బాధ్యతను ఇండియా ప్రభుత్వమే నిర్వర్తిస్తుండేది. వచ్చే ఏప్రిల్‌లోకా కూడా యీ బాధ్యతను ఇండియా ప్రభుత్వమే నిర్వర్తిస్తుంది. ఏప్రిల్ 1 వ తేదీన, ఇండియా, పాకిస్థాన్‌లలోని బ్రిటిషు హైకమీషనర్లు బ్రిటిష్ స్మశానవాటికల రక్షణ బాధ్యతను స్వీకరిస్తారు.

పారిస్, డిసెంబరు 17 : టాంకింగ్ రాష్ట్రానికి చెందిన హైఫాంగ్ కోస్తా ప్రాంతంలో వీట్‌నాం సైనికులవద్ద 40 టన్నులవరకూ ఫిరంగిగుండ్లను, 80000 తుపాకిసంధ్లను ఫ్రెంచి సైనికులు వశపరచుకొన్నట్లు ఇండో చైనాలో ఫ్రెంచి హైకమాండ్ ప్రకటిస్తున్నది.

'ఈ ప్రభుత్వాన్ని 'తాత్కాలిక ప్రభుత్వం' అనడమే పొరపాటు'

నిజాం కొత్తప్రభుత్వంగురించి రామానంద తీర్థగారి ప్రకటన

(యునైటెడ్ ప్రెస్)

బొంబాయి, డిసెంబరు 17 : "నిజాం ప్రభుత్వం ప్రజలలో విభేదాలు కల్పించి ప్రజా ఉద్యమాన్ని నీరసపరచ ప్రయత్నిస్తున్నది. నామమాత్రపు సంస్థలనూ, వ్యక్తులనూ ప్రోత్సహించి పైకి తెస్తున్నది. ప్రభుత్వం స్థితిగతుల విషమస్థాయిని గుర్తించి ప్రజల కోర్కెలను పూర్తిగా పాటించడానికి తరుణం మించిపోతున్నదని గ్రహించాలి. ప్రస్తుత పరిపాలనలో గడిచే ప్రతి ఒక్కరోజూ ప్రబల విస్తృత ఆటంకాలను సృష్టిస్తున్నది. అవి గడవరానివి అవుతవేమోనని నేను భయపడుతున్నాను." అని నిజాం సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానంద తీర్థగారు నేడు అన్నారు.

సంస్థాన కాంగ్రెస్ నిర్వహిస్తున్న సమరంలో సమధికోత్సాహంతో పాల్గొనవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ స్వామిజీ ఇల్లా అన్నారు :

ప్రజాస్వామ్య సిద్ధాంతంలో విశ్వాసంవున్న ము సింసోదరులను కూడా యీ పోరాటంలో పాల్గొనవలసిందని ఆగిస్తున్నాను. ఇది హిందువులకూ ముస్లిములకూ జరుగుతున్న తగాదా కాదు. ప్రస్తుత నిరంకుశ పరిపాలనతో, భూస్వాముల ప్రాబల్యంతో, వెనుకపడి ఉన్న సంస్థానాన్ని ప్రజాస్వామ్య పరిపాలనలో, ప్రగతిపథాన, సౌభాగ్యవంతమైనదానినిగా చేయడానికే ఈపోరాటం జరుగుతున్నది. బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడడం మూలంగా జరిగే పూర్తిమార్పు సంస్థానంలోని సాధారణ ముస్లిముకు ఇప్పటికన్నా ఎక్కువ అవకాశాలూ, అభివృద్ధి కలిగిస్తుంది. సంస్థాన ముస్లిములు తమ భవిష్యత్తు ఇతర ప్రజల భవిష్యత్తుతో అవినాభావ సంబంధం కలిగివున్నదన్ని గుర్తించాలి. తమలో కొందరు అనుసరిస్తున్న ప్రజాస్వామ్య ప్రతికూల ధోరణి ఆత్మహత్యా సదృశమైనదని గ్రహించాలి.

సంస్థానంలోని షెడ్యూల్డ్ జాతులకు సాంఘిక న్యాయము, ఆర్థిక స్వాతంత్ర్యము, కలిగించడానికి సంస్థాన కాంగ్రెస్ కంకణం కట్టుకొన్నదనీ, భవిష్యత్ ప్రజాస్వామ్య నిజాం సంస్థానంలో ఎన్నికలు జరిగే ప్రతి సంస్థలోనూ వారికి జనాభాను బట్టి ప్రాతినిధ్యమివ్వడమవుతుందనీ నేను హామీ ఇస్తున్నాను.

నిజాం ప్రభుత్వం నిన్నను ఏర్పాటుచేసిన తాత్కాలిక ప్రభుత్వం గురించి స్వామిజీ ఇల్లా అన్నారు: నిజాం ప్రభుత్వానికి నేను రెండు ప్రశ్నానాంశాలు తెలియచేశాను. ఒకటి-భారత సమస్యలో చేరే సమస్యను ప్రజాభీష్టం తెలుసుకొనడం ద్వారా పరిష్కరించడం. రెండు- వెంటనే బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పాటుచేయడం. ముందు ఈరెండింటికీ అంగీకరించాలని కోరాను. కాని వీటి విషయమై యెట్టి హామీ రానందున సంస్థాన కాంగ్రెసు ప్రభుత్వ ప్రతిపాదనలను తిరస్కరించింది. పోరాటం కొనసాగించడానికి నిశ్చయించింది. కనుక కాంగ్రెసు వ్యక్తి ఎవ్వరూ కూడా తాత్కాలిక ప్రభుత్వంలో పాల్గొనరు. పాల్గొంటే వారు కాంగ్రెసు విశ్వాసాన్ని కోల్పోతారు. ఎవరైనా అట్టి పని చేశారంటే క్రమశిక్షణను పాటించనివారవుతారు. సంస్థాన కాంగ్రెసుకూ, ప్రజలకూ ద్రోహం చేసినవారవుతారు.

అ. ప్రె. విలేఖరి ఇట్లు వ్రాశారు: నిజాం ప్రభుత్వం ఏర్పాటుచేసిన తాత్కాలిక ప్రభుత్వం అనబడే దానిలో పాల్గొంటున్న వారిలో ఒకరైన జి. రామాచారిగారిని కాంగ్రెస్ వ్యక్తిగా పేర్కొనడం, కాంగ్రెసుకూడా ఇందులో పాల్గొంటున్నదన్న తప్పు అభిప్రాయం ప్రజలలో కలిగించే యత్నమే, అని స్వామి రామానంద తీర్థగారన్నారు.

నిజాం ప్రభుత్వానికి సంస్థాన కాంగ్రెసుకూ ప్రధానాంశాల విషయంలోనే సమాధానం సుదరనందున, కాంగ్రెస్ తాత్కాలిక ప్రభుత్వంలో పాల్గొనడమనే ప్రశ్నే రానేరాదని అందరూ స్పష్టంగా తెలుసుకోవాలి. కాంగ్రెస్ తరఫునగానీ, వ్యక్తిగతంగాగానీ తాత్కాలిక ప్రభుత్వంలో పాల్గొనవలసినదని కాంగ్రెస్ ఎవరికీ అధికారం ఇవ్వలేదు.

సంస్థాన కాంగ్రెస్ అభిప్రాయంలో, ఇప్పుడు ఏర్పడిన ప్రభుత్వాన్ని తాత్కాలిక ప్రభుత్వం అనడమే పొరపాటు.

కనుక సంస్థాన కాంగ్రెస్ ఇటీవల నిశ్చయించిన తన కార్యక్రమాన్ని కొనసాగిస్తుంది.

నిజాంప్రధాని రేడియోప్రసంగం

హైదరాబాద్, డిసెంబరు 17 : నిజాం ప్రధాని మీర్ లాయక్ అలీగారు నేడు హైదరాబాద్ రేడియోలో ప్రసంగిస్తూ కొత్తగా ఏర్పాటయిన తాత్కాలికప్రభుత్వం గురించి ఇల్లా అన్నారు : అన్నిపక్షాలవారి నుంచీ సాధ్యమైనంత ఎక్కువ సహకారం పొందడానికి సర్వప్రయత్నాలూ చేశాను. రాజకీయంగానూ, ఇతరత్రానూ పరస్పర విరుద్ధ అభిప్రాయాలతో ఉన్నవారు వీలైనంతవరకూ ఏకాభిప్రాయానికి రావడానికి సర్వావకాశాలూ ఇవ్వడమైనది. కొందరు సహకారం చేయలేదు. మరికొందరు నిర్మాణాత్మకంకాని విమర్శలుచేసి, ప్రతిబంధకాలు కలిగించడానికి ప్రయత్నించారు. అయినా నేను ఆఖరిక్షణంవరకూ, వాస్తవంగా దేశసేవ చేయాలని హృదయపూర్వకంగా నమ్మేవారందరికీ అవకాశం ఇచ్చాను.

ఇక ప్రభుత్వం, సంస్థాన పరిపాలనా వ్యవహారాలలో ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతాధికారం వహించేందుకు వీలైన రాజ్యాంగం తయారుచేయడానికి ఒక సంఘాన్ని ఏర్పాటుచేయ పూనుకొంటుంది.

తాత్కాలిక ప్రభుత్వం ప్రథమలక్ష్యం సంస్థానంలోని కొన్ని భాగాలలో వున్న భయాందోళనాశాంతులను తొలగించడం. శాంతి అభ్యుదయాలకు భంగం కలిగించే ప్రయత్నాలన్నిటినీ ప్రభుత్వం తన సర్వశక్తులూ వినియోగించి నిరోధిస్తుంది.

విదేశవ్యవహారాలవిషయంలో ఈ ప్రభుత్వం విజేతలతో, ముఖ్యంగాభారత అధినివేశంతో, సంబంధ బాంధవ్యాలు బలపరుచుకోవడానికీ, సన్నిహిత, స్నేహపూర్వక సుఖకర సామరస్యం నెలకొల్పకొనడానికి ప్రయత్నిస్తుంది. ఇందుకుభారతప్రభుత్వమూ, ఇరుగు పొరుగు భారతరాష్ట్రాలూ తోడ్పడితేనని ఆశిస్తున్నాను. ఏయే దేశాలన్నేహం అవసరమని ఏజెండ్లను నియమించుకుంటామో ఆ దేశాలతో ఆర్థిక సంబంధ బాంధవ్యాలుకూడా ఏర్పరుచుకో ప్రయత్నిస్తాం. భారత అధినివేశ నాయకుల, రాష్ట్రనాయకుల రాజనీతిజ్ఞత ఇండియకు తోడ్పడుతుందని భావిస్తున్నాను.

పోతే సంస్థానంలో, అత్యవసర ఆహార పదార్థాల ఉత్పత్తి అధికంగా జరగడానికి, అవి సక్రమంగా పంపిణీ అవడానికి ప్రజలలో పలువురికి ఉద్యోగాలు లభించడానికి ఆ రీత్యా వారి కొనుగోలు శక్తి, జీవన ప్రమాణము అభివృద్ధి కావడానికి ఈ ప్రభుత్వం కృషిచేస్తుంది. కంట్రోళ్ళను క్రమంగా రద్దుచేస్తాము.

నిజాం స్టేషన్లకు టిక్కెట్లు

నాగపూర్, డిశంబరు 16 : నిజాం రైల్వే స్టేషన్లకు టిక్కెట్లు యిచ్చే విషయమై లోగడ అమలు జరిపిన నిర్బంధ ఉత్తర్వులను సి. పి. ప్రభుత్వం రద్దు చేసినది. భారత నిజాం ప్రభుత్వాలు చేసుకొన్న యథాతథపు ఒప్పందికివచ్చిన స్థితిగతులు మారినందున ఈ ప్రకారం చేయడమైనది.

వెడ్ మేయర్ హెచ్చరిక

[1-వ పేజీ తరువాయి]

బారిగాన్న విలియంబిలిట్ ఫ్రాన్స్, ఆస్ట్రియా, ఇటలీలకు ప్రస్తుతం చేయతీర్మానించిన సహాయాన్నయినా ఆపి, ఆ మొత్తాన్ని యావత్తూ చైనాకు పంపడం అత్యంతావసరం అని చెప్పారు. వాంగ్ కైషేక్‌తో చైనా అంతర్యుద్ధం గురించి సంప్రదించడానికి జనరల్ హెడ్‌క్వార్టర్ వెంటనే చైనా వెళ్లాలని ఈయన సూచించాను. ఆయన వెళ్లకపోతే జనరల్ హెడ్‌క్వార్టర్సుగాని, లేక సమర్థుడైన మరొక సేనానినిగాని పంపాలన్నారు. చైనాలో అమెరికా రాయబారిగా ఉంటున్న జాన్ లీటన్‌స్టీవర్ట్ చైనాకు తక్షణం సహాయం జరగాలని ఎన్నో కేబిల్‌గ్రామ్సు పంపినా ప్రభుత్వంనుండి ప్రత్యుత్తరమైనా ఇవ్వలేదన్నారు.

చేనేత కంట్రోలు

1947 సం॥ మదరాసు హౌండులూము క్లాతు కంట్రోలు అర్డరు, చేనేత ఉత్పత్తి కంట్రోలు అర్డరు డిశంబరునుండి రద్దయినట్లు మదరాసుప్రభుత్వంవారు ప్రకటించిరి.

చైనాకు కెనడా యుద్ధసామగ్రి

ఇప్పటివరకు 2 ఓడలలో సప్లయి: కొందరి ఆక్షేపణ

వాన్‌కోవర్, డిసెంబరు 18 చైనా జాతీయ ప్రభుత్వానికి కెనడీయను ఆయుధాలను, విమానాలను సప్లయి చేస్తున్నందుకు అనేక కెనడీయను సంస్థలు, కెనడీయను పౌరులు తమ ఆక్షేపణలు తెలుపుతున్నారు. చైనా అంతర్యుద్ధంలో కెనడా ఈ విధంగా ప్రత్యక్షంగా ఒకపక్షానికి సహాయపడుతున్నదని వీరు అధిక్షేపిస్తున్నారు.

నౌకలద్వారా సాగుతున్న ఈ సప్లయిలలో రాజకీయ అంతరార్థ మేదీలేదనీ, కెనడాకు అమెరికన్ డాలర్ల అవసరం ఎంతైనావున్నది. కాబట్టి వాటిని సేకరించడానికి సప్లయిలు సహాయపడగలవనీ కెనడీయన్ అధికారులు ఆరోపణలకు సమాధానం చెబుతున్నారు.

ఇటీవలనే 12 లక్షల డాలర్ల విలువగల చిన్నచిన్న ఆయుధాలు, మందుగుండు సామగ్రి, విమానాలకు కావలసిన భూతల సామగ్రి మొదలైనవి వెళ్లినవి. ఈ విధంగా చైనా వెళ్లినవాటిలో ఇది రెండవ ఓడ. 1945 లో జరిగిన పరస్పర సహాయ ఒడంబడికను అనుసరించి కెనడా చైనాకు 16 లక్షల డాలర్ల విలువ వరకూ సామగ్రిని, కెనడాలోనే తయారై మిగిలివున్న 170 మస్కిట్టోలో బాంబర్ విమానాలను సప్లయి చేయవలసివున్నది. రెండున్నర కోట్ల డాలర్ల ఋణాన్ని కూడా కెనడా ఇవ్వదలచింది.

కొన్నివారాల క్రితం మాంట్రియల్ రేవు పట్టణం నుంచి కొన్ని విమానాలు, మందుగుండు సామగ్రి కలసి మొత్తం 13 లక్షల డాలర్ల విలువ వరకూ ఓడలో చైనాకు కెనడా ప్రభుత్వం పంపించింది.

ఆంధ్రదేశంలో గాలివాన

పంటలకు నష్టం

పొన్నూరు, డిసెంబరు 15 గత రెండు రోజులనుంచీ గాలివాన మూలంగా చేతుల్లో అడుగుఎత్తున నీరు నిలిచింది కోయవలసిన పైరు పడిపోయి గింజరాలిపోయింది. కోసిన పనలీట మునిగింది. చలిన జనములిత్తులు అక్కరకు రావని రైతులు భయపడుతున్నారు. పంట నూటికి 20 వంతులు నష్టమవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

రాజోలు

రాజోలు, డిసెం 15: మొన్న రోజుల్లో గాలీ, రాత్రివర్షం, నిన్న పగలు కొంచెం వాన మళ్లీ సాయంత్రంనుంచి అర్ధరాత్రి వరకూ కుంభవృష్టి కురిసింది చల్లిన జనములిత్తులూ, పంటలూ పూర్తిగా నష్టమవుతాయని రైతులుఆందోళన పడుతున్నారు.

ప్రభుత్వం ఈస్థితిగతులను పరిశీలించి రైతులకు తగు సహాయం చేయాలని లేపర్లైతాలూకా కాంగ్రెసు అర్థనైజరు వ్రాస్తున్నారు.

మచిలీపట్నం

మచిలీపట్నం, డిసెంబరు 15 నిన్నటి తుపానుమూలంగా పరిపంట పూర్తిగా దెబ్బతిన్నది. రెండోపంటకింద వేసిన జనము మినుము, పెసలుకూడా పూర్తిగా పాడైపోయినవి.

తెనాలి

తెనాలి, డిసెంబరు 16 కొన్నివేల ఎకరాలలో కోసి పనలుగా వేయబడిన వరిపైరు నిన్నటి తుపానుమూలంగా పూర్తిగా నాశనమైపోయింది.

పుయ్యూరు

పుయ్యూరు, డిసెంబరు 15 తుపాను మూలంగా వరిపైరు పూర్తిగా దెబ్బతిన్నది.

వర్షాలులేక పంటలకు నష్టం

నాయుడుపేట, డిశం 16 ఈ మెట్టపట్ల 40 గ్రామాలలో ఈయేడు వర్షాలులేక పంటలుపాడైపోయినవి. ప్రభుత్వం పంటనే పరిశీలించి ప్రజలకు సహాయం చేయాలనీ ఈగ్రామ కాంగ్రెసు కార్యదర్శి వ్రాస్తున్నారు.

ధాన్యసేకరణ తగ్గింది

కిశంబరు 11 తేదీతో అంతమయ్యే వారమునందు ధాన్యసేకరణ యీ ప్రదేశాలలో జరిగినది. బ్రాంచులలో క్రితంవారం సంఖ్యలుగలవు. పగోదావరి 3302 టన్నులు (2475) కృష్ణగోదావరి 1500 టన్నులు (1472) మధుర 251 టన్నులు (166) ఇతరజిల్లాల సంఖ్యలు రాలేదు

కిన్నజిల్లా, రామ్నాడు, మధుర జిల్లాలందు బియ్యం నిలువా గట్టిపోగా కూడు వారాలకు సరిపోవునంత తంజావూరుంచి పంపబడెను.

నుదరాసు హోండురు

మదరాసు ఏరియా చైనాకు కమాండరుగా నున్న మేజరు జనరలు ఎఫ్ ఎం ఫ్రీగేనేర్ గారు, ఢిల్లీలో అస్సాం పంటు జనరలుగా బదిలీ చేయబడి పాకిస్థానే ఫ్రీగాకియరు గా తానిసుగారు నియమింప

అన్నియు సమృద్ధిగా దొరికిన పూర్వపురోజులలో దుబారాఖర్చు చేసినను ఫరవాయంజేదికాదు. మితవ్యయము తప్పని సరియగు, ఈరోజులలో

హామాం & 501 సబ్బుల

చిన్నముక్కలనుకూడా భద్రపరచుట అత్యావసరము.

ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్.

బ్యాంక్ ఆఫ్ బరోడా, లిమిటెడ్.

(స్థాపితము : 1908)

(బరోడాలో స్థాపించబడినది. మెంబర్లయబిలిటి పరిమితము)

ఘనతవహించిన, గయక్వాడ్ మహారాజావారి అదరణక్రిందను. శోభాయుక్రిందను

అనుమతిపొందిన మూలధనము	...	రు. 2,40,00,000
జారీచేసి, చందావేసిన మూలధనము		రు. 2,00,00,000
చెల్లించబడిన మూలధనము	...	రు. 1,00,00,000
రిజర్వు ఫండు	... ...	రు. 1,05,00,000

హెడ్ ఆఫీసు : బరోడా

మద్రాసు బ్రాంచి: 3, ఎఱ్ఱబాలుచెట్టివీధి, జి. టి. టెలిఫోన్ : 2675. మేనేజరు:-డి. ఎస్. డిసౌజా.

కోయంబత్తూర్ బ్రాంచి: 55, పెద్దబజారు వీధి, టెలిఫోన్ : 280. ఏజెంటు:-కల్లూరి గోపాలరావు.

భారతదేశములోని అన్ని ముఖ్యకేంద్రములలోను, బ్రాంచీలు, ఏజెన్సీలు గలవు.

★

అన్నిరకముల దేశీయ-విదేశీయ బ్యాంకింగు వ్యాపారము చేయబడును.

డబ్ల్యు. జి. గ్రౌండ్‌వాటర్, జనరల్ మేనేజరు.



శుభ్రపరుపపడి - ఉపశమనం పొంది - మాన్పబడినవి

శీఘ్రంగా, తేమప్రదంగా మానుటకు ప్రఖ్యాత విషనివారక చర్మాంజనమగు జాంబక్ నుపయోగించుడు. జాంబక్‌లోని శుద్ధిచేయబడిన ఓషధీతైలములు అద్భుతముగా శమనపరచును. విషపూరితమగు కుఱుపులలోని క్రిములను తొలగించి, శుభ్రపరచి, పాడయినచర్మమును శీఘ్రముగా తిరిగి ఆరోగ్యవంతముగా జేయును. మొటిమలు, క్రిమికోటులు, మొదలగు వాటివల్ల కలిగే చర్మ వ్యాధులు, గాయములు, ఏనుగుగజ్జి, కాళ్లు, పాదాల మంటలు, సోరియాసిస్ మొదలైన వాటి కన్నింటికి జాంబక్, ప్రపంచఖ్యాతి గాంచిన చికిత్స.

జాంబక్ వాడండి.

Zam-Buk

ప్రపంచఖ్యాతిగాంచిన మూలికలతైలము.

ఇందులో జంతువులక్రొవ్వులేదని గ్యారంటీయివ్వబడినది

ఏజంట్లు: దాదా అండ్ కంపెనీ, నైనప్పనాయక్ వీధి, పి. టి. మద్రాసు.



ఇది నిజంగా నమ్మదగిన నీపార్టు. కోమాల్ టూత్ పేస్టులోని పరిశుభ్రపరచు గుణములకు పొగడ్త ఇది నోటి దుర్వాసనను పోగొట్టి, హాయిగా నుంచును. దీనిని రోజూ వాడితే, చిగుళ్ళు గట్టిపడును. పదుచుదనపు దంతములు నిలబెట్టుటకు ఇది అమూల్యమయినది.

Komal మిల్టు ఆఫ్ మెగ్నీషియా టూత్ పేస్టు

కోమాల్ మాన్యుఫాక్చరింగ్ కెమిస్ట్సు లిమిటెడ్.

ఇంపీరియల్ చేంబర్సు, విల్సన్ రోడు, బెలార్డు ఎస్టేట్, బొంబాయి.

డిస్ట్రిబ్యూటర్సు: మెసర్సు పి. ఎం. మైకేల్ అండ్ కంపెనీ, 289, రైనాబజారురోడు, మద్రాసు.

సిలోన్, మైసూరు, ఆంధ్ర జిల్లాలకు : డబ్ల్యు. వి. నాయుడు అండ్ కో, నం 9, ఈస్టువాల్డ్ చిత్రాకులం వీధి, మైలాపూరు - మద్రాసు.

రాష్ట్రరాజ్యాంగ నిర్మాణం

కౌన్సిల్‌లో తీర్మానం ఓటమి

చెన్నపురి, డిసెంబరు 17: మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో నేడు ప్రశ్నోత్తరాల అనంతరం రాష్ట్రరాజ్యాంగ నిర్మాణంపై రాష్ట్రశాసనసభ చర్చకు అవకాశమివ్వవలెనని కౌన్సిల్ కోరుచున్నట్లు భారత రాజ్యాంగ పరిషత్తుకు మద్రాసు ప్రభుత్వం తెలియచేయవలెనని డాక్టరు ఏ. లక్ష్మణస్వామి మొదలియార్ తీర్మానం వీగిపోయింది.

చర్చలో డా॥ వి. కె. జాన్ రాజ్యాంగ నిర్మాణం అతిక్రమంగా జరుగవలసియున్నదనిరి. బలవత్తరమైన కేంద్ర ప్రభుత్వం ఉండవలెననీ, దానివల్ల రాష్ట్రప్రభుత్వాల అధికారాలు తగ్గవనీచెప్పిరి. కాలానుగుణమైన మార్పులకు కూడా అవకాశం నూతన నిర్మాణంలో ఉండవలెననిరి. నూత్నరాజ్యాంగ నిర్మాణం అమలుజరుగుటలో జాప్యం కారాదనిరి. డా॥ మొదలియార్‌గారు వారి సోదరుని (రామస్వామి మొదలియార్, మైసూరు దివాన్) మాటలనే పునర్వచించినారని డాక్టరు జాన్ చెప్పిరి. రాష్ట్రశాసనసభల ప్రతినిధులు పరిషత్తులో ఉన్నందువలన రాష్ట్ర శాసనసభలు వేరే ఆమోదించవలసిన అవసరం లేదనిరి.

శ్రీ బి. భీమారావుగారు చెన్నరాష్ట్రంలోని ప్రతిపక్షం యొక్క ప్రతినిధులు రాజ్యాంగ పరిషత్తులో ఉన్నందువలన నూత్న నిర్మాణానికి ఎవరూ అభ్యంతరపెట్టే అవకాశముండదనిరి.

ముత్తరంగ మొదలియార్ తీర్మానమును ప్రతిఘటించిరి. రెండుశాసనసభలు ఉండరాదని తమ అభిప్రాయమైనప్పటికి, మరికొన్ని విషయాలలో నూత్న రాజ్యాంగం తమకు నచ్చనప్పటికీ వెంటనే అమలు జరగవలసిన అవసరం ఉన్నదనీ, రాష్ట్ర శాసనసభల చర్చలవలన, జాప్యం కారాదని చెప్పిరి.

బొల్లి వీరాయణస్వామి నాయుడుగారు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అధికారాలు ఎట్లు పంచబడినవో తెలుసుకోవలసిన అవసరం ఉన్నదనిరి. ఆర్థికాది విషయాలను రాష్ట్ర శాసనసభలు చర్చించవలసియున్నదనిరి. రాబడిపన్ను వంటి వాదగ్రస్త విషయాలనుగురించి రాష్ట్ర సభల అభిప్రాయం తెలుసుకోవలెననిరి. ఇక్కడ ముఖ్యసమస్య రాజ్యాంగ రచన కాదనీ, ఆదాయాల పంపకమనీ చెప్పిరి.

యస్. రంగారెడ్డిగారు రాజ్యాంగ రచననుపరిషత్తయినా చేయుటలేదనీ, ఒకకమిటీ రచించు నిర్మాణమును పరిషత్ ఆమోదించు చున్నదనీ, తిరిగి రాష్ట్రశాసన సభల ఆమోదం అవసరంలేదనిరి. నారాయణమీనన్‌గారు కూడా తీర్మానమును ప్రతిఘటించిరి.

మంత్రి డా॥ సుబ్బరాయన్‌గారు రాజ్యాంగ పరిషత్తు ఎన్నికల కార్యక్రమం ప్రాతినిధ్యాల గురించి వివరించుచూ అసెంబ్లీలలోని ప్రతినిధులనే కాని కౌన్సిల్ సభ్యులను పరిషత్తులోకి తీసుకొనరాదని బ్రిటిష్‌ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పిరి. కాని కౌన్సిల్ సభ్యులు పరిషత్తు ఎన్నికలలో నిలబడుటకు ఆటంకమేమీ లేదు.

భారతరాజ్యాంగం 1935 లో ఫెడరేషన్ సూత్రాలనే అనుసరించింది. ఇప్పుడు కూడా ఆసూత్రాలపైనే పరిషత్తు ఎన్నికలు జరిగినవి. కాని క్రమంగా యూనిటరీపద్ధతిపై కేంద్రప్రభుత్వం బలవత్తరంగా ఉండవలెననీ, ప్రపంచరాజ్యాలలో బలవత్తర రాజ్యంగా ఉండవలెననీ అందరూ అభిప్రాయపడుచున్నారు. దేశవిభజనతరువాత కూడా మనదేశజనాభా 30 కోట్లున్నది. మన ప్రధాని నెహ్రూ అత్యుత్కృష్టస్థితిని పొందినాడు. ప్రపంచరాజ్యసమితికి అతడే వెళ్లగలిగితే భారతదేశప్రతిష్ఠ అనేకరెట్లు ఇనుమడించేది. అందువల్ల యూనిటరీ విధానంపట్ల అనేకమంది సుముఖులుగా ఉన్నారు. దీనినిబట్టి రాష్ట్ర కేంద్రప్రభుత్వాల మధ్య అధికారాలు, ఆర్థికసంపదల నెట్లు పంచవలెనో పైవిషయాలను దృష్టితో పెట్టుకొని రాజ్యాంగపరిషత్తు రాజ్యాంగ రచన చేస్తున్నది.

కేంద్రప్రభుత్వానికి ఈనాటి కంటె అధిక అధికారాలను రాష్ట్ర విషయాలనురించే కాకుండా స్వదేశ సంస్థానాల విషయాల్లోకూడా ఇవ్వవలసిన అవసరం కనపడుచున్నది. దీనికి తిరువాంకూరు, మైసూరు సంస్థానాలలో జరుగుచున్న సంఘటనలే తార్కాణం.

పై విషయాలవల్ల వెంటనే నూత్న రాజ్యాంగం అమలుజరుగవలసిన అవసరం ఉన్నది. పరిషత్తు వచించుచున్న రాష్ట్ర రాజ్యాంగాలు ప్రచురితమైనవి. అని రహస్యంగా ఉంచబడలేదు. మన అభిప్రాయాలను తెలుపుటకు యెవరి నిర్బంధంలేదు. అందువల్ల రాష్ట్రశాసన సభలు చర్చించవలసిన అగత్యంలేదు.

అబ్దుల్ లతీఫ్ ఫరూకీగారు ఈ విషయంపై ఇంకా చర్చ అవసరం లేదనిరి. రాజ్యాంగపరిషత్తుకు సూచనలు చేయుట ఈ కౌన్సిల్‌కు కొత్తగాదనీ, ఆంధ్రరాష్ట్రం గురించి అట్టి సూచనలు ఇదివరలో చేయబడిందనీ చెప్పిరి. ఇప్పుడిట్టి తీర్మానం అనవసరమని చెప్పుట తగదనిరి. మొదలియార్‌గారి తీర్మానోద్దేశం స్పష్టంగానే ఉన్నదనీ, దీనినంగీకరించుటకు ఇంతర్చ అవసరమనీ చెప్పిరి.

ఉప్పీసాహెబుగారు తీర్మానమును బలపర్చిరి.

డా॥ లక్ష్మణస్వామి మొదలియార్ చర్చకు సమాధానమిచ్చుచూ ఉత్తమ రాజ్యాంగనిర్మాణమే తమ ఆశయంకూడానని చెప్పిరి. 3 మాసాలకింద తాము ఈతీర్మానమును ప్రవేశపెట్టినారనీ అప్పటికీ ఈనాటికీ సభ్యుల వైఖరిలో చాల మార్పున్నదనిరి. అప్పుడే తీర్మానంపై చర్చ ముగిసిన చో నూతన రాజ్యాంగం అమలు జరుపుటకు చాలా వ్యవధి ఉండివుండేదనిరి. కాని యిప్పటికైనా రాజ్యాంగ పరిషత్తు ఏప్రిల్‌లో కాని సమావేశం కాజాలదనీ, 1948 ఏప్రిల్ నెలలోకాని అమలుజరుగుటకు అవకాశంలేదనీ అందువల్ల చాలా వ్యవధి ఉన్నందువల్ల కౌన్సిల్ చర్చకు అవకాశమిచ్చుట యుక్తమనీ చెప్పిరి.

రాష్ట్రశాసనసభలు రాజ్యాంగ నిర్మాణమును గురించి తానీ అభిప్రాయములు తెలుపు అవకాశం వుండవలెనని రాజ్యాంగపరిషత్తే నిర్ణయించింది. అందువల్ల కౌన్సిల్ చర్చకు అవకాశమివ్వవలెననుటలో పరిషత్తు సభ్యుల సమర్థతకు ఆక్షేపించుట ఏమీ లేదని చెప్పిరి.

ఇతరదేశాలలో మాదిరిగానే కొంతసంగ్రామం జరిగిన తర్వాతనే భారతదేశంలో కూడా రాజ్యాంగ పరిషత్తులు నిర్మించబడినవి. ఇతర దేశాలలో నూత్నరాజ్యాంగాలపై రాష్ట్రశాసనసభల ఆమోదం పొందినవి. కెనడాలో ప్రిన్స్ ఆఫ్ ఎడ్వర్డ్ ద్వీపం తన కోరికలను తీర్చకపోతే కెనడా రాజ్యాంగ పరిషత్తులో పాల్గొనదని బెదరించినప్పుడు అంగీకరించబడింది.

ఇట్లే రాష్ట్రశాసనసభల అభిప్రాయాలను తెలుసుకొన్నప్పుడు రాజ్యాంగ పరిషత్తు చేతులు మరింత బలపడగలవు. ఇట్టి కోరికను కౌన్సిల్ సభ్యులు ప్రతిఘటించుట వింతగా ఉన్నది.

రాజ్యాంగపరిషత్తు కార్యక్రమాలు రహస్యంగా జరిగినవి. ఇతర దేశాలలో అట్లు జరగలేదు. రాజ్యాంగపరిషత్తులో వోటింగు వ్యక్తుల అభిప్రాయాలపైఆధారపడిఉన్నది. రాష్ట్రప్రభుత్వం అభిప్రాయాలనుబట్టిగాని రాష్ట్రశాసనసభల అభిప్రాయాలనుబట్టిగాని అక్కడ పని జరగలేదు.

కేంద్రప్రభుత్వం బలవత్తరంగానే ఉండవలెను గానీ రాష్ట్రాల సామరస్యంతో అట్లుండవలెను. ఈ రాజ్యాంగం ఒకజాతి నిమిత్తమేగాని పక్షంకోసం రచించబడలేదు. కౌన్సిల్ చర్చ వోటింగువల్ల ఏమీ ఉపయోగం ఉండదు. కాని చర్చవల్ల ఏంతో ఉపకారం జరగగలదు. తమ తీర్మానం నేడు సభలో ఓడిపోవచ్చును గాని చర్చను, సభ్యుల అభిప్రాయాలను ఎవ్వరూ చెరిపివేయజాలరని డా॥ మొదలియార్ చెప్పిరి.

బడ్జెట్ సెషన్‌లో రాష్ట్రరాజ్యాంగాలను రాష్ట్రశాసనసభ చర్చకు అవకాశమిచ్చినచో జాప్యంఎన్నడూ ఉండదనిరి.

సభానాయకులు డా॥ రాజన్ గారు జాతీయ వ్యవహారాల్లో జాతికోసం పాటుబడి త్యాగాలుచేసినపార్టీ అధికశ్రద్ధ వహించడం న్యాయమేననిరి. తరువాత రాజ్యాంగపరిషత్తు సర్వస్వతంత్రమైనదిగా నిర్మింపబడింది.

రాజ్యాంగరచన రహస్యంగా ఉంచబడలేదు. ఇట్టి వ్యవహారంలో కాంగ్రెస్ అన్నిపక్షాలవారికీకూడా సమానావకాశాలు ఇచ్చింది. ఇంతవరకూ రాజ్యాంగరచన చాలా చురుగ్గానే నడిచింది. ఇప్పుడు వారి నిర్ణయాలను మనం చర్చించుట యుక్తంగాదు.

ఇంతలో డా॥ మొదలియార్ తాము పరిషత్తు నిర్ణయాలను చర్చించ కోరలేదనీ, చిత్తు రచనను చర్చించకోరినారనీ చెప్పిరి. పరిషత్తు కార్యక్రమం జాప్యం కాకుండా ఉండవలెనంటే మనప్రతినిధులద్వారా మన అభిప్రాయములను పరిషత్తుకు తెలపవచ్చును. ఇక్కడ ఒకపార్టీ నిరంకుశ వర్తనఅనే ప్రసక్తిలేదు. ఇంక చర్చించవలసిన అవసరం ఎక్కడున్నది అని డా॥ రాజన్ గారు ప్రశ్నించిరి. పరిషత్తు నిర్ణయించినట్లు నూత్నరాజ్యాంగంయొక్క ప్రధాన సూత్రాలు ఇదివరలోనే ప్రకటించబడినవి. వానితో ఏకీభవించినట్లయితే ఇంక చర్చకు అవసరమేలేదు.

తీర్మాన ప్రతిపాదకుల సదుద్దేశాన్ని తాము సందేహించడంలేదు కాని, నూత్నరాజ్యాంగం అమలు జరగుటలో జాప్యం కాగలదనే భయంతో తీర్మానమును తామంగీకరించలేకున్నారని డా॥ రాజన్ చెప్పిరి.

తీర్మానముపై వోటింగు జరుగవలెనని ప్రతికూలపక్షంవారు కోరినారు. తీర్మానమునకు అనుకూలంగా 10 వోట్లు ప్రతికూలంగా 21 వోట్లు వచ్చినవి. తీర్మానం నిరాకరించబడింది.

జంతుబలినిషేధం

యస్. బి. ఆదిత్యన్‌గారి జంతుబలి నిషేధశాసనమును ప్రవేశపెట్టుటకు లెజిస్లేటివ్ కౌన్సిలు ఆరంభంలో అనుమతించింది. హిందూదేవాలయాలలోనూ, పండుగల సందర్భంలోనూ జంతుబలిని నిషేధించుట ఈశాసనోద్దేశం.

ఈ శాసనం ప్రతులు సభ్యులకు అందలేదని డా॥ రాజన్‌గారు అధ్యక్షునికి సూచించిరి. ఇప్పుడు వానిని ప్రచురించి సభ్యులకు ఇవ్వవలసిన బాధ్యత తమపై లేదని అధ్యక్షులు చెప్పిరి. శాసనమును సభలో ప్రవేశపెట్టుటకు కేవలం అనుమతిని మాత్రమే ఆదిత్యన్‌గారు కోరుతున్నారనీ, చర్చ తరువాత జరుగవచ్చుననీ అధ్యక్షులు చెప్పిరి. తరువాత ఆదిత్యన్‌గారి శాసనమును ప్రవేశపెట్టుటకు కౌన్సిల్ అనుమతించింది.

ముస్లిమతధర్మాదాయసంస్థల క్రమ నిర్వహణకు అబ్దుల్‌లతీఫ్ ఫరూఖీగారి బిల్లును ప్రవేశపెట్టుటకుకూడా సభ అనుమతించింది.

సర్వీసులగూర్చి తీర్మానం చర్చకు రాలేదు

ఫలహారాన్వయం మదరాసు కౌన్సిలు తిరిగి సమావేశమైనపుడు శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు ప్రభుత్వోద్యోగుల సర్వీసు నియమాలు, సెంట్రల్ పేకమిషను జీతాల స్కేళ్లు మదరాసు ప్రభుత్వోద్యోగులకు వర్తింపజేయవలసిన విషయం చర్చకు తీసుకోవలెనని తెచ్చిన తీర్మానం ప్రతిపాదింపబోతున్న సమయంలో సభానాయకుడు డా॥ రాజన్‌గారు 63 వ నిబంధన ప్రకారం సభాకార్యక్రమం మరుసటి అంశమును చర్చకు తీసుకోవలసిందని ప్రతిపాదించిరి. తన తీర్మానం ప్రతిపాదించుటకు మధ్యాహ్నం అవకాశం యిస్తామని తెలిపి సభానాయకు డీవిధమున వేరేఅంశమును చర్చకు తీసుకోవాలని ప్రతిపోదించడం ఆశ్చర్యంగా నున్నదని శ్రీ సూర్యనారాయణరావుగారు తెలిపి తన తీర్మానమును ఉపసంహరించుకోడం లేదనిరి.

ఆపైని డా॥ రాజన్‌గారి ప్రతిపాదనను ఓటుకు పెట్టగా సభవారు దానిని ఆమోదించిరి.

హైహిందీ! 'సమధర్మ' హైహిందీ!

తెనుగు జాతీయ వారపత్రిక

సుమారు 15 సంవత్సరములు జాతీయోద్యమములో కారాగారవాస మనుభవించి, మద్రాసు కుట్రకేసులో మనకు చిరపరిచితులగు శ్రీ టి. కన్నమగారి సంపాదకత్వమున 1947 డిసెంబరు 31-వ తారీఖున ఆంధ్రసోదరీ, సోదరాభిమానులతో పలువడుచున్నది.

అన్ని జిల్లాలకు, తాలూకాలకు, పట్టణములకు ఏజెంట్లు కావలయును.

సంవత్సరము చందా రు. 12-0-0 6 మాసములకు చందా రు. 6-8-0

విడి పత్రిక 1 టికి రు. 0-4-0 సహాయ సంపాదకులు కావలయును.

'సమధర్మ' 6, మణ్ణుఖరాయనవీధి, చాకలిపేట, మద్రాసు 21.

FOR Perfume COMPOUNDS

WRITE TO

BHIMRAJ JITMAL & COMPANY

PEERBHOY BUILDING, PRINCESS ROAD. BOMBAY 2.

PHOENIX PRESS

సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీ లిమిటెడ్,

పో బా. నెం 182, మద్రాసు-1

సర్వీసు, భద్రత, సౌష్ఠవములకు చిహ్నము.

దక్షిణభారతదేశములో ఇటువంటి కంపెనీలలో మొదటిదైన ఈ కో-ఆపరేటివ్ లైఫ్ ఆఫీసుతరఫున, పనిచేయువారికి, పురోభివృద్ధిగల ఉద్యోగము లభింపగలదు

సికాయిస్ పాలిసీ మీ పెట్టుబడి సమస్యను పరిష్కరింపగలదు. మీభవిష్యత్తును గురించిన ఆందోళన తొలగించును ఈ విధంగా మీ గృహాన్ని కాపాడుకొనండి

ధారాళమైన పాలిసీ షరతులు - జీవితభీమాలో అన్ని నవీనమైన స్కీములు - గలవు

వివరములకు వ్రాయండి

కావలెను

(o):

మద్రాసునగరంలోను ఇతర మండలాలలోను

ప్రభుత్వకార్యాలయాలలోని గవర్నమెంట్‌సర్వీస్ మినిస్టీరియల్, సబార్డినేట్ శాఖ లన్నిటిలోను ఉద్యోగంలో చేరడానికి అభ్యర్థులు కావలెను

దరఖాస్తులు.

1. మండలాలలో

జిల్లా కలెక్టర్లకు

2. మదరాసునగరంలో

ఆయా శాఖల అధికారులకు పంపుకొనవలెను.

దరఖాస్తుకాపీలను గవర్నమెంట్ చీఫ్‌సెక్రటరీకికూడా పంపవలెను

వెంటనే ఉద్యోగంలో చేరగలవారే దరఖాస్తు చేయవలెను

(సం.) చీఫ్ సెక్రటరీ,
మద్రాసు ప్రభుత్వం.

ఎం. అండ్ ఎస్. ఎం. అండ్ ఎస్. ఐ. రైల్వేలు

ప్రయాణీకుల చార్జీలు, రేట్ల మార్పు.

ప్రయాణీకుల చార్జీలు.

1948 జనవరి 11- తేదినుండి. ఎం. అండ్ ఎస్. ఎం; ఎస్. ఐ. రైల్వేలతో సహా, ఇండియన్ గవర్నమెంటు రైల్వేలన్నిటిమీద ప్రయాణీకుల చార్జీలు హెచ్చింపబడును. ఆ తేదీనుండి అమలులోనికి వచ్చు ప్రయాణీకుల చార్జీలు దిగువ పద్ధతిలో నుండును.

	ప్రయాణీకుల చార్జీలు-మైలు 1-కి
1-వ తరగతి ...	... 30 దమ్మిడీలు
2-వ తరగతి ...	... 16 దమ్మిడీలు
ఇంటర్ ...	... 9 దమ్మిడీలు (మెయిల్), 7½ ,, (ఎక్స్‌ప్రెస్)
3-వ తరగతి ...	... 5 దమ్మిడీలు (మెయిల్), 4 ,, (ఎక్స్‌ప్రెస్)

సీజన్ టిక్కెట్ల చార్జీలు గూడ హెచ్చింపబడును.

ఇపుడు ప్రయాణీకుల చార్జీలలో విధించిన హెచ్చుచార్జీలు ఉపసంహరింపబడును. అయితే, అది యితరరకము కోచింగ్ ట్రాఫిక్కుకు వర్తించును.

గుడ్సు రేట్లు:

అదే తేదినుండి ఇండియన్ గవర్నమెంటు రైల్వేలన్నిటిమీదను, కొన్ని ఇండియన్ స్టేట్ రైల్వేలమీదను, గుడ్సుట్రాఫిక్కుకు సంబంధించిన రేట్ల నిర్మాణములో అతి ముఖ్యమైన మార్పులు చేయబడును. గుడ్సు ట్రాఫిక్ మార్గములలో గూడ ముఖ్యమైన మార్పులు చేయబడును. పాకిస్తాన్ రైల్వేలమీద, అనగా, నార్తు వెస్టరన్, ఈస్టరన్ బెంగాల్ రైల్వేలమీదగూడ, వర్తించు గుడ్సు రేట్లమీద మార్పు చేయబడును.

ఇండియన్ గవర్నమెంటు రైల్వేలమీదను, కొన్ని యిండియన్ స్టేట్ రైల్వేల మీదను, జరుగు ముఖ్యమైన మార్పులు దిగువ తెలుపబడినవి.

(i) గుడ్సుట్రాఫిక్కులో ప్రస్తుతమున్న 1 మొదలు 10 వరకుగల తరగతులకు బదులు 1 మొదలు 8 వరకుగల తరగతులు వుంచబడును. 9, 10 తరగతులు తీసివేయబడును.

(ii) 1 మొదలు 8 వరకు గల తరగతులమీద మైలుకు మణుగు 1-కి రేట్లు హెచ్చింపబడును.

(iii) 1 మొదలు 8 వరకుగల తరగతులతోపాటు, కొత్తగా మూడు ప్రత్యేక తరగతులు అనగా స్పెషల్ క్లాసు, ఏ. బి. సి. ప్రవేశపెట్టబడును.

(iv) 1 మొదలు 8 తరగతులతో సహా, స్పెషల్ క్లాస్ 'సి' కి ఒకేవిధమైన రేటు వుండును. 4 మొదలు 8 వరకుగల తరగతులకు, స్పెషల్ క్లాసులు ఏ. బి. లకు, టెలిస్కోపిక్ జేసిన్‌మీద రేటు వుండును.

(v) ప్రస్తుతము వాడుకలోవున్న కొన్ని స్పెడ్యూల్ రేట్లు ఉపసంహరింపబడును.

క్లాసులలో మార్పుల కారణముగా, అనేక సరకుల క్లాసిఫికేషన్‌లో మార్పులు జరుగును దిగువవాటిలో కూడా మార్పులు జరుగును.

(a) చార్జికి కనీసదూరము.
(b) ఒక్కొక కన్‌సైన్‌మెంటుకు కనీసపు చార్జి.
(c) క్లాసు రేట్లకు, కనిష్టము, గరిష్టము.
(d) కొద్దిదూరమునకు చార్జీవిధింపు.

రీజులు రౌండింగ్ చేయుపద్ధతిగూడ మార్చబడును.

థర్డ్ క్లాసురేట్లు (ఫ్లాట్, టెలిస్కోప్) వరుసగానున్న మైలేజి జేసిన్ మీద వర్తించును. అనగా, రేట్లు, ఇండియన్ గవర్నమెంటు రైల్వేలమీదను, కొన్ని ఇండియన్ స్టేట్ రైల్వేలమీదను, కలిసి మొత్తము దూరమునకు వర్తించునే గాని, యిప్పటి వలె, ప్రత్యేకముగా ఒక్కొక రైల్వే మైలేజీమీద వర్తించదు.

మొత్తము చార్జీమీద రూపాయకు రెండణాలవంతున ప్రస్తుత మున్న హెచ్చింపు చార్జి యిప్పటివలె ముందు గూడ విధింపబడుచుండును.

సంగ్రహముగా పైన తెలిపిన మార్పులవల్ల ప్రస్తుతపు గుడ్సు ట్రాఫిక్కునందు అసంఖ్యాకమైన మార్పులు జరుగును. 1948 జనవరి 1-వ తేదినుండి వర్తించు రేట్లను గురించిన భోగట్టా తెలిసికొనుటకుగాను ఎం. అండ్ ఎస్.ఎం. రైల్వేకు సంబంధించిన ట్రాఫిక్ రేట్ల విషయములో, మద్రాసులోని చీఫ్ కమర్షియల్ మేనేజరుగారికిని, సౌత్ యిండియన్ రైల్వేకు సంబంధించిన ట్రాఫిక్ రేట్ల విషయములో, తిరుచునాపల్లిలోని చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటుగారికినీ దరఖాస్తుపెట్టుకొనవలెను.

మద్రాసు, 16-12-1947.

MADURA
LAKSHMI
READYMADE GARMENTS
కావలెను
మద్రాసు సిటీతోసహా అన్ని ఆంధ్రజిల్లాలకు రు. 10,000 పైగా పెట్టుబడి పెట్టగలవారు.
పేరొందిన మా
"లక్ష్మి" రెడీమేడ్
గుడ్డలకు
జిల్లా అమ్మకపు ఏజెంట్లు కావలెను.
షరతులకు 31-12 47 లోగా వ్రాసి తెలిసికొనండి.
"LAKSHMI" READYMADE MFG. CO., 234, Ramnad Road. Madurai.



డిస్ట్రిబ్యూటరులు
కె. వి. నారాయణరావు అండ్ బ్రదర్సు, బెజవాడ.

రాష్ట్రంలో ఎన్. జి. ఓ. ల సమ్మె పరిస్థితి

ప్రజారక్షణ చట్టముక్రింద కొందరి అరెస్టు

ఈ నెల 15 న తమ కనీస కోర్కెలు సాధించుటకుగాను. రాష్ట్రమంతటా సమ్మెచేస్తున్న నాన్‌గజిటెడ్ ఉద్యోగులు యింకా తమ సమ్మెను కొనసాగిస్తున్నారు. కొన్నిచోట్ల కొంతమంది ఉద్యోగులను ప్రజారక్షణ చట్టముకింద పోలీసులు అరెస్టుచేసిరి. సమ్మె వివరములు యీకింద తెలియజేయబడెను.

17-న బెజవాడలో స్థితి

బెజవాడ, డిసెంబరు 17: ఎన్.జి.ఓ.ల సమ్మె ప్రారంభమై ఇవ్వాళ 8-వ రోజు. స్థానిక ఉద్యోగుల సమ్మెస్థితి ఏమీమారలేదు. నిన్నామొన్నా ఆఫీసులకు వెళ్లిన వారుకూడా నేడు రానివేశారు.

నూజివీడు, గన్నవరం, నందిగామ, తిరువూరు, జగ్గయ్యపేట తాలూకాలలో సమ్మె జయప్రదంగా జరుగుతున్నదట. మొత్తంమీద 100 కి 95 మంది ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు. నిన్న పాయంత్రం ఉద్యోగుల సంఘం సభచేయ తలపెట్టగా అధికారులు నిషేధించారు.

కడప

కడప, డిసెంబరు 16: ప్రభుత్వ కార్యాలయముల పని చురుకుగా సాగుచున్నదని కడపజిల్లా కలెక్టరు శ్రీ మిచెల్‌గారు మీ విలేఖరితో చెప్పిరి. జిల్లామొత్తంమీద ఎంతమంది ఎన్. జి. ఓ. లు సమ్మె చేస్తున్నదీ నికరమైన సంఖ్య చెప్పలేమని కలెక్టరుగారు చెప్పిరి. కడప డెప్యూటీ తాసిల్దారు శ్రీ జి. వెంకట శేషయ్యగారిని ప్రజారక్షణ చట్టముకింద పోలీసులు అరెస్టుచేసిరి. ప్రభుత్వ కార్యాలయములవద్ద పోలీసు బందోబస్తు చేయబడెను. దాదాపు 600 మంది ఎన్. జి. ఓ. లకు 30 మంది మాత్రం సమ్మెలో పాల్గొనలేదని జిల్లా నాన్‌గజిటెడ్ ఉద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ ఆర్. సుబ్రహ్మణ్యంగారు తెలియ చేసిరి. డిప్యూటీ తాసిల్దారు హోదాకల ఉద్యోగులు, అంగుమించిన హోదాగల ఉద్యోగులు సమ్మెలో పాల్గొనలేదు. రెవెన్యూడివిజన్ ఆఫీసరు సమ్మెవిషయంలో మతపుస్థను యిరికించిన ఫలితంగా ఒక ముస్లిం గుమాస్తా ఆఫీసుకి వెళ్లెను. సమ్మె ప్రశాంతముగా జరుగుచున్నది.

బద్వేలు సబ్‌మాజిస్ట్రేటు శ్రీ వి. ఆర్. రాములింగశాస్త్రిగారిని పోలీసులు అరెస్టు చేసి యిక్కడకు తెచ్చిరి.

కర్నూలు

కర్నూలు, డిసెంబరు 16: ఈజిల్లా నాన్‌గజిటెడ్ ఉద్యోగులసంఘ అధ్యక్షుడు శ్రీ సి. వెంకట స్వామిగారిని జిల్లా మాజిస్ట్రేటు ఆదేశానుసారం ప్రజారక్షణ చట్టముక్రింద పోలీసులు అరెస్టుచేసి వెంటనే బళ్లారి సెంట్రల్ జైలుకు తీసుకొని వెళ్లిరి. తత్ఫలితంగా యీరోజున చాలమంది ఎన్. జి. ఓ. లు సమ్మెలో పాల్గొనిరి. తాసిల్దారు, డెప్యూటీ తాసిల్దారు హోదాగల ఉద్యోగులు, కో అపరేటివు సబ్ రిజిస్ట్రారు సమ్మెలో పాల్గొనలేదు. ఎన్. జి. ఓ. ల సమ్మెపట్ల సానుభూతి సూచకంగా స్థానిక మరాఠీ వర్తకులు హర్తాళ్ చేసిరి.

చిత్తూరు

చిత్తూరు, డిశంబర్ 15: ఈ పట్టణములోని నాన్ గజిటెడ్ ఉద్యోగులలో దాదాపు 90% మంది యీరోజునుండి సమ్మె చేస్తున్నారు. తాసిల్దారు, డెప్యూటీ తాసిల్దారు హోదాగల ఉద్యోగులు మాత్రం సమ్మెలో పాల్గొనలేదు.

ఆదోని

ఆదోని, డిసెంబరు 15: ఈపట్టణములోని మొత్తం 103 నాన్‌గజిటెడ్ ఉద్యోగులకు 99 మంది యీరోజునుండి సమ్మె చేస్తున్నారు. తాసిల్దారు, అసిస్టెంటు తాసిల్దారు, స్థానిక సబ్‌మాజిస్ట్రేటుగార్లు సమ్మెలో పాల్గొనలేదు.

హిందూపురం

హిందూపురం, డిసెంబరు 15: ఈపట్టణములోని నాన్‌గజిటెడ్ ఉద్యోగులలో కొద్దిమందితప్ప మిగిలిన అందరూ యీరోజునుండి సమ్మెచేస్తున్నారు.

అనంతపురం

అనంతపురం, డిసెంబరు 15: ఈ పట్టణములోని ఎన్. జి. ఓ. లు కొద్దిమంది మినహా గా అందరు సమ్మెచేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయములవద్ద పోలీసు కాపలా ఉంచబడెను. ఇద్దరు ఎన్. జి. ఓ. లు నిరశనవ్రతం పూనిరి. ధర్మవరం సబ్ మాజిస్ట్రేటు శ్రీ వి. నరసింగరావుగారిని ప్రజారక్షణ చట్టముకింద పోలీసులు అరెస్టుచేసి వెల్లారు తీసుకొనివెళ్లిరి.

బంగారులు

బంగారులు, డిసెంబరు 16: ఈ పట్టణములోని ఎన్. జి. ఓ. లు యీరోజునుండి సమ్మె చేస్తున్నారు. దాదాపు అన్ని కార్యాలయములలోని పని స్తంభించిపోయినది. దాదాపు 80% మంది సమ్మెలో పాల్గొనిరి. ప్రభుత్వ కార్యాలయములవద్ద పోలీసు బందోబస్తు ఉంచబడెను.

భద్రాచలం

భద్రాచలం, డిసెంబరు 16: ఈ పట్టణములోని 50% మంది ఎన్. జి. ఓ. లు సమ్మె చేస్తున్నారు. సమ్మె ప్రశాంతంగా జరుగుచున్నది.

చీరాల

చీరాల, డిసెంబరు 16: సబ్ రిజిస్ట్రారు, డెప్యూటీ తాసిల్దారు మినహాగా యీ పట్టణములోని నాన్‌గజిటెడ్ ఉద్యోగులందరు సమ్మె చేస్తున్నారు. సమ్మె ప్రశాంతముగా జరుగుచున్నది.

హనోన్పేట

హనోన్పేట, డిసెంబరు 16: ఈ పట్టణంలోని నాన్‌గజిటెడ్ ఉద్యోగులందరు సమ్మె చేస్తున్నారు.

విజయనగరం

విజయనగరం, డిసెంబరు 17: ఈ పట్టణములోని ఎన్. జి. ఓ. లు యీ నెల 15 న ప్రారంభించిన సమ్మెను యింకా కొనసాగిస్తున్నారు. డెప్యూటీ తాసిల్దార్ గారు సమ్మెలో పాల్గొనలేదు.

ఎన్. జి. ఓ. లు సమ్మెచెయ్యని ప్రదేశములు

భీమవరం

భీమవరం, డిసెంబరు 15: ఈపట్టణములోని నాన్ గజెటెట్ ఉద్యోగులు సమ్మె చెయ్యకుండా యథారీతిగా ఆఫీసులకు వస్తున్నారు.

తిరుత్తణి

తిరుత్తణి, డిసెంబరు 15: ఈపట్టణములోని నాన్‌గజిటెడ్ ఉద్యోగులు సమ్మెచేయుటలేరు.

రాయచోటి

రాయచోటి, డిసెంబరు 15: ఈపట్టణ నాన్‌గజిటెడ్ ఉద్యోగులసంఘ అధ్యక్షుడు కార్యదర్శులు తమ పదవులకు రాజీనామా చేసిన ఫలితంగా పట్టణ ఎన్. జి. ఓ. సంఘము రద్దుచేయబడెను. ఈరోజున ఉద్యోగులందరు యథారీతిగా ఆఫీసులకు వెళ్లిరి.

బాపట్ల

బాపట్ల, డిశంబరు 17: ఈ పట్టణంలోని నాన్‌గజిటెడ్ ఉద్యోగులు నిన్నటి నుండి సమ్మె చేస్తున్నారు. సబ్ కోర్టు ఉద్యోగి ఒకడు పనిలోకి వెళ్ళెను. జిల్లా మునిసిఫ్ కోర్టు ఉద్యోగులు, హైకోర్టుఆఫీసు ఉద్యోగులు, స్కూలు డెప్యూటీ ఇనస్పెక్టరు ఆఫీసు ఉద్యోగులు యీరోజు నుండి సమ్మెచేయుటకు నిర్ణయించిరి. పట్టణ ఎన్. జి. ఓ. లు శ్రీ వి. సాంబశివరావుగారి అధ్యక్షతను సమావేశమై కార్యవర్గము ఎన్నుకొనిరి.

గుంటూరు

గుంటూరు, డిశంబరు 17: సమ్మె చేస్తున్న వారిపై క్రమశిక్షణ చర్య తీసుకొంటామని ప్రభుత్వము ప్రకటించి నప్పటికి యీ పట్టణములోని నాన్‌గజిటెడ్ ఉద్యోగులు యింకా సమ్మెను ప్రశాంతంగా కొనసాగిస్తున్నారు. సమ్మె చేస్తున్న వారి సంఖ్య రోజు రోజుకీ పెరుగుచున్నది. జిల్లా కోర్టు ఉద్యోగులు కూడ సమ్మెలో చేరిరి. సహకారశాఖ ఆఫీసుకు వెళ్లిన చేత జిల్లా పోలీసు సూపరింటెండెంటు ఆఫీసు మాత్రం పనిచేయుచున్నది.

మచిలీపట్నం

మచిలీపట్నం, డిసెంబర్ 17: జిల్లా అడిషనల్ మాజిస్ట్రేటు ప్రయత్నముల ఫలితంగా జుడిషియల్ సిబ్బంది మినహాగా మిగతా ఉద్యోగులందరూ యీ రోజు మధ్యాహ్నం 3 గం. 30 ని. తరువాత ఆఫీసులకు - జుడిషియల్ సిబ్బంది ఆఫీసులకు రేపు హాజరగుదురని తెలిసింది.

ఏలూరు

ఏలూరు, డిసెంబర్ 18: సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు డిస్మిస్ చేయబడుదురని ప్రభుత్వం హెచ్చరిక చేసినప్పటికి సమ్మె పరిస్థితిలో ఎటువంటిమార్పు కలుగలేదు. ఈ నెల 15, 16 తేదీలందు పనిలోకి వచ్చిన స్ట్రైకింగు పాఠశాల ఉపాధ్యాయులుకూడ యీరోజున సమ్మెలో పాల్గొన్నారు.

ఏలూరు, డిసెంబరు 18: జిల్లాపోలీసు ఆఫీసుఉద్యోగులు, సబ్‌మాజిస్ట్రేటు ఉద్యోగులు సమ్మెలో పాల్గొనలేదు. జిల్లావిద్యాశాఖాధికారి ఆఫీసు ఉద్యోగులలో కొద్దిమంది మాత్రం సమ్మెలో పాల్గొనుచున్నారు. మిగతా ఆఫీసులలోని ఉద్యోగులు చాలమంది సమ్మెలో పాల్గొనుచున్నారు.

నిడదవోలు

నిడదవోలు, డిసెంబర్ 17: ఈపట్టణంలోని నాన్‌గజిటెడ్ ఉద్యోగులసమ్మెపరిస్థితిలో ఇంతవరకు చెప్పుకుంటిమార్పు కలుగలేదు. దాదాపు 100 మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొనుచున్నారు. సమ్మె ప్రశాంతముగా జరుగుచున్నది.

రాజోలు

రాజోలు డిసెంబర్ 17: ప్రభుత్వము చేసినహెచ్చరికవలన యీపట్టణ ఎన్. జి. ఓ. సమ్మె పరిస్థితిలో యింతవరకు ఎటువంటి మార్పు కలగలేదు. వ్యవసాయ డిమాన్‌స్ట్రేటరు, జాయింట్ సబ్ రిజిస్ట్రారు, ఇద్దరు మరిపులు సమ్మెలో పాల్గొనుచున్నారు. సమ్మె ప్రశాంతముగా జరుగుచున్నది.

తిరుపతి

తిరుపతి, డిశంబరు 17: స్థానిక సబు మేజిస్ట్రేట్ కోర్టులోని ఉద్యోగులు యీరోజున పనిలోకి వెళ్లిరి. చంద్రగిరి లోని రెవెన్యూ ఆఫీసులన్నీ పనిచేయుచున్నవి. చంద్రగిరి తాసిల్దారుకూడ ఆఫీసుకువెళ్లెను. స్థానికజిల్లా మునిసిఫ్ కోర్టు ఉద్యోగులు మాత్రం యింకా ఆఫీసులకు వెళ్ళలేదు.

బెజవాడ

బెజవాడ, డిశంబరు 17: ఈపట్టణ అసిస్టెంట్ కమర్షియల్ టాక్సు ఆఫీసరు శివరామయ్యగారికి, జిల్లా కమర్షియల్ టాక్సు ఆఫీసరుగారికి, ఫ్లామర్సు, నందిగామ సబ్ రిజిస్ట్రారుగార్లకు వెంటనే పనిలో చేరవలసిందనీ లేక పోయినచో డిస్మిసు చేయబడుదురనీ జిల్లా మాజిస్ట్రేట్ ఆర్. ఎన్. మలయప్పన్‌గారు తాఖీదులు జారీ చేసిరి. జిల్లా ఎన్. జి. ఓ. సంఘ కార్యకర్తలకు గూడ యిటువంటి తాఖీదు లే పంపబడెను. వెంటనే ఆఫీసులకు వెళ్లక పోయినచో డిస్మిసుచేయబడుదురని సమ్మె చేస్తున్నవారందరికీ వ్యక్తిగతముగా తాఖీదులంపబడెను. ఎన్. జి. ఓ. సమ్మెసందర్భంలో, ఊరేగింపులు, బహిరంగసభలు జరుపుటను నిషేధించుచు సబ్ డివిజనల్ మాజిస్ట్రేట్ జి. సింహాద్రిగారు 144 వ సెక్షనును 15 రోజులపాటు అమలుపరచిరి.

కర్నూలు

కర్నూలు, డిసెంబరు 17: పత్తికొండ డెప్యూటీ తాసిల్దారు కె. లక్ష్మణగారు ఎన్. జి. ఓ. ల సమ్మెలో పాల్గొన్నారని వారిని పోలీసులు ప్రజారక్షణచట్టముక్రింద అరెస్టుచేసి వేలూరుజైలుకు తీసుకొని వెళ్లిరి. స్పెషల్ డెప్యూటీ తాసిల్దారు లాజరస్ సేట్ సమ్మెలో పాల్గొనుటచే సస్పెండు చేయబడెను. జిల్లా ఎన్. జి. ఓ. సంఘ అధ్యక్షుడు సి. వెంకటస్వామిగారు అరెస్టయిన కారణంగా వారిస్థానే అధ్యక్షుపదవికి సాహెబ్‌గారు ఎన్నుకొనబడిరి. ఎన్. జి. ఓ. సమ్మెసందర్భంలో పట్టణకమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి పి. హనుమంతిరావ్, ఆంధ్రరాష్ట్రస్థానికసంస్థల ఉద్యోగసంఘం కర్నూలుబ్రాంచి కార్యదర్శి టి. జామన్నగార్లు రెండు వేలమందికి ఊరేగింపులు, బహిరంగసభలు జరుపరాదని ఉత్తరువు చేస్తూ సబ్‌డివిజనల్ మాజిస్ట్రేటుగారు 144 వ సెక్షను అమలుపరచిరి. ఇంతవరకు ఆఫీసులకు వెళ్లుచున్న కొద్దిమంది ఉద్యోగులుకూడ ఈరోజు సమ్మెలో పాల్గొనిరి.

విశాఖపట్నం

విశాఖపట్నం, డిసెంబరు 18: ఎన్. జి. ఓ. సమ్మె సందర్భంలో ఊరేగింపులు, బహిరంగసభలు జరుపుటను, పికెటింగ్ చేయుటను నిషేధిస్తూ 15 రోజులపాటు 144-వ సెక్షన్ అమలుపరచబడెను. 3-వ రోజుకూడ సమ్మె ప్రశాంతముగా జరుగుచున్నది.

ధర్మవరం

ధర్మవరం, డిసెంబరు 17: ఎన్. జి. ఓ. సమ్మె సందర్భంలో స్థానిక సబ్‌మాజిస్ట్రేటు నరసింగరావుగారిని ప్రజారక్షణ చట్టముకింద పోలీసు సర్కిల్ ఇనస్పెక్టరు అరెస్టుచేసి వేలూరుజైలుకు తీసుకొని వెళ్లిరి.

విజయనగరం

ఎన్. జి. ఓ. ల సమ్మె సందర్భంలో శ్రీకాకుళం, కడప, హిందూపురం, చిత్తూరులలో యీనెల 17 నుండి 144-వ సెక్షన్ అమలుపరుపబడెను.

మదరాసు ధరలు

మదరాసు, డిసంబరు 18

బంగారు-తండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-కి ఎడ్వర్డు బొమ్మ వెల 63-0-0 పెట్లుబంగారు తులం 105-8-0 మూసబంగారు 105-0-0. సీమ పండి తులం 100-కి (రెడి) 173-0-0 తులం పండి 1-కి 1-12-0.

న్యూయార్కు దూది

న్యూయార్కు, డిసంబరు 17: జనవరి 36.76/ నా॥ మార్చి 35.94/35.95 మే 35.60/35.62 జూలై 34.42/34.43 అక్టోబరు 31.43/31.43 డిసంబరు 30.77/ నా. మార్చి 30.50/ నా. మే 30.17/ 30.17/

మిడ్లింగ్ హోజరు	36.76
మార్చి (తరిమధర)	36.21
(కనిమధర)	35.91

మార్చి హాయిదాధరలు

నేటి ప్రారంభం	వెల	36.17
నిన్న		35.86
,, ముగింపు	వెల	35.94
నిన్న		36.11

బిస్కట్ రంగములలో నమూనారము ..... నెం. 4



ఆధునికదినములలో బిస్కట్

'బిస్' అనగా రెండుసార్లు. 'కట్' అనగా వేయించుట. దీనిని తయారు చేయడం మామూలుగా వేయించడం కంటె విశిష్టమైన పద్ధతి. నిర్దిష్ట పరిస్థితులలో, మెషినరీ ద్వారా ను ప్రాసెస్ ద్వారాను తయారుచేయబడును. ఆక్మి ప్రతి విషయములోను నిర్దుష్టమైనది.

Acme BISCUITS

ఆక్మి స్పెషల్, డైనమ్, మేరీ, కడ్డప్ప క్రీం, క్రీం క్రేకరు, సాల్టెడ్, పెటిట్ బురే, జింగర్ క్రీం, జింజర్ నట్, ఆరోరూట్ వావర్, టిన్ ఆరోరూట్, కిండర్ గార్డన్.

ఆక్మి బిస్కట్

మోడి బిస్కట్ కంపెని, మోడినగర్ యు. పి.

మద్రాసు రాష్ట్రమునకు సోల్ డిస్ట్రిబ్యూటరులు:
మెసర్సు. కార్ అండ్ కో., 2 తంబుచెట్టివీధి, జి. టి. మద్రాసు.
లోకల్ ఏజంట్లు:
మెసర్సు. శ్రీరామకృష్ణా అండ్ కో., పోస్టుబాక్సు నెం. 33, కాకినాడ.
మెసర్సు. పారమౌంట్ ఏజన్సీస్, గవర్నరుపేట, బెజవాడ.
మెసర్సు. పూరి మ్యూజిక్ హౌసు, గ్రాండ్‌రోడ్, పూరి.
మెసర్సు. బర్మా కన్‌స్ట్రక్షన్ ట్రేడింగు కో., జయవిల్లా, పుతూరు, తిరుచినాపల్లి.

అవునంటి, కావలసినంత మంచి వూలు వున్నది, కాని నేసిన గుడ్డ చాలినంతలేదు.
ఎందుచేత నగా, భారీవాల్ వులెన్ గుడ్డలకు గిరాకీ అమితంగా వున్నది. ఇంతే కాకుండా, పంజాబు కర్మాగారములు, రవాణా యిబ్బందులు, గవర్నమెంటువారు జారీచేసిన 1947 వులెన్ గుడ్డు కంట్రోల్ ఆర్డరు, యివన్నీ కలసి, మేము ప్రజలకు తయారుచేసినంత సరుకు సప్లయి అగుటకు ప్రతిబంధకములైనవి.
మాకుసూచి ఆశాజనకమైనది. ఎందుచేత నగా, ఈ దేశమున యిదివరకు తయారైన వాటిల్లో భారీవాల్ సరుకులు శ్రేష్ఠమైనవని మా నమ్మకము. సరళం పరిస్థితులు అభివృద్ధి యగువరకు, ఓపిక పట్టియుండ గలందులకు కోరుచున్నాము.

Dhariwal
WOOL-WEAR
లోదీలు * బ్లాంకెట్లు
వర్సెటెట్లు * ట్వీడ్సు
నిటింగ్ యారన్సు, రగ్గులు
హోసైరీ * వగైరా.
న్యూ ఈగర్టన్ వులెన్ మిల్సు, భారీవాల్, తూర్పు పంజాబు

సంతైనవి
పుష్టికరమైనవి
సాధారణ స్వీట్సులా రుచిగలవి
ముఖ్యమైన మూడు లక్షణాలున్నవి.
(1) మధురమైన రుచి. (2) పుష్టివిలువలో మించినవి. (3) పరిశుభ్రతలో లోపంలేదు. సాధారణ స్వీట్స్ అనేటప్పుడు జాగ్రత్త ఉంచుకోండి.

ఔవరీస్ స్వీట్స్
కె. పి. పి. తయారీ

కాసినో టాయిలెట్ పౌడరు

చర్మమునకు కాంతిని, లావణ్యమును ఇచ్చును. ముఖ్యముగా పసిబిడ్డలకు వాడినచో చర్మరోగములను రానీయకుండా కాపాడి మంచిఆరోగ్యమును కలిగించును.
ఒకసారి వాడిన దీని గుణము మీకే తెలియును.
అన్నిషాపులలో దొరకును.
CHANDRA TRADING Co,
93, Acharappan Street,
Madras 1.

అమెరికన్ కెమేరా

ఇపుడే వచ్చినది. అమెరికన్ గ్లిక్సు కెమేరా. పసిబిడ్డగూడ దీనితో మంచి ఫోటోలు తీయవచ్చును. ప్రతి కెమేరాతో తోలుసంచి, 16 ఫొటోలకు ఫిలిములు, ఉచితము. ఖరీదు రు, 21/- పోస్టేజి రు 1/-.
PARKER WATCH CO.
166, Harrison Road, Calcutta.

గనేరియామిక్చర్
గనేరియా రోగములను గ్యారంటీగా మర్దించును
సీసా 1 కి రు. 3-0-0
యు. పి. మెడికల్ హాల్, బెజవాడ

ఆరోగ్యసుధ
సమస్త మేహ సెగసవాయి వ్యాధులకు
తులము 1 కి రు 6-0-0 లు
స్త్రీసుధ
స్త్రీలయొక్క సమస్తవ్యాధులకు
తులము 1 కి. రు. 4-0-0 లు
బాలసుధ
చాలురయొక్క సమస్తవ్యాధులకు
50 మాత్రలు రు 1-0-0
డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రి & సన్సు.
రాజమండ్రి (M.S.M.R.Y.)

Edited, Printed & Published by
S, Sambhu Prasad, at the Andhra Patrik Press, No 7, Thambu Chetty st, Madras

వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి సరఫరా

కమిటీ నియమించాలని కౌన్సిల్‌లో ప్రతిపాదన

చెన్నపురి, డిసెంబరు 15: మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో నేడు మధ్యాహ్నం పొట్లి నారాయణస్వామి నాయుడుగారు వ్యవసాయం, ఇరిగేషన్ల అభివృద్ధి నిమిత్తం విద్యుచ్ఛక్తి సప్లైకి శాసన సభ్యులతో ఒక కమిటీని నియమించవలెనని ఒక తీర్మానం ప్రతిపాదించిరి.

తీర్మానం ఈ కిందివిధంగా ఉన్నది:— (1) భూమి సాగునిమిత్తం నూతులు రిజర్వాయర్లకు విద్యుచ్ఛక్తి సప్లై కావలెనని ఏ యే జిల్లాలలో ఎన్ని దరఖాస్తులు వచ్చినవో అన్నిటినీ పరిశీలించుటకు (2) ఉన్న వస్తువులతో విద్యుచ్ఛక్తిని పై దరఖాస్తుదారులకు సప్లై చేయుటకు (3) అధికాహారోత్పత్తి నిమిత్తం వ్యవసాయ కార్యాల నిమిత్తంతప్ప ఇతర కార్యాలకు విద్యుచ్ఛక్తి నివ్వకుండుటకు (4) ఆరుమాసాలలోగా వ్యవసాయదారులకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయుటకు తగు చర్యను సూచించుటకు మద్రాసు అసెంబ్లీ, కౌన్సిల్ సభ్యులతో ఒక కమిటీని నియమించవలెనని ప్రభుత్వానికి కౌన్సిల్ సూచించుచున్నది:

వ్యవసాయం నిమిత్తం ప్రభుత్వం తగు సహాయం చేయడం లేదని నారాయణస్వామి నాయుడుగారు తీవ్రంగా విమర్శించిరి. ప్రభుత్వం, పల్లెలకు అన్యాయం చేసి పరుపాయాలన్నిటినీ బస్తీలకే సమకూరుస్తున్నారని చెప్పిరి. ఆహారం కొరతతీర వరకూ విద్యుచ్ఛక్తి పల్లెల్లో రైతులకు వ్యవసాయం నిమిత్తం సరఫరా చేయవలెనని రి.

పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి యం. భక్తవత్సలంగారు రైతులు విద్యుచ్ఛక్తి కోరుట తమకు చాలా సంతోషదాయకంగా ఉన్నదని రి. రైతులకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయుటకు తమకు అభ్యంతరం లేదు కాని నాయుడుగారి తీర్మానం అంగీకరించజాలమని రి. వ్యవసాయం నిమిత్తం విద్యుచ్ఛక్తి ఎట్లు వినియోగించుచున్నదీ, వినియోగించదలచిందీ త్వరలో ప్రకటన చేయగలమని రి.

ఇప్పటికి చెన్నపట్నంలో ప్రతినెలా 2500 గజాల కేబుల్సు కావలసివస్తున్నది. ఈ కేబుల్సు పల్లెల్లో ఉపయోగానికి పనికి రావు. పల్లెల్లో పంపు సెట్లు మొదలైనవి కావలెను. ఇతర దేశాలలో దొరికినంత మటుకు ప్రభుత్వం కొంటున్నది. కాని ఈ వస్తువులు దొరకడం చాలా దుర్ఘటంగా ఉన్నది. పాతరైల్వే స్తంభాలను ప్రభుత్వం కొంటున్నది.

ఇదికాక పల్లెల్లో బుణాలు ఇవ్వడం ఒక సమస్య. విద్యుచ్ఛక్తిసప్లయి చాలినంత లేదు.

సర్కారులకు త్వరలో మచ్‌ఖండ్ ప్రాజెక్టువల్ల విద్యుచ్ఛక్తి సమృద్ధిగా రాగలదు. బెజవాడ థెర్మల్ స్టేషన్ మరింత బలపరుచుటకు, నెల్లూరులో మరొక స్టేషను కట్టుటకూ, పశ్చిమ గోదావరిజిల్లాలో పూర్వం ఒకసారి యత్నించిన థెర్మల్ స్టేషను తిరిగి కట్టుటకు ప్రభుత్వం నిశ్చయించింది. అయితే విద్యుచ్ఛక్తిని పల్లెలకు మాత్రమే ఉపయోగించటం జరగదు. బస్తీలలో పరిశ్రమలలో అవసరం.

ప్రస్తుతం జరుగుచున్నది తృప్తికరంగా లేకపోవచ్చును, కాని వస్తువులు దొరకడం కష్టంగాఉంది. రైతులసహాయం నిమిత్తం ప్రభుత్వం సర్వవిధాలా సహాయం చెయ్యగలదని మంత్రిగారు వాగ్దానమిచ్చిరి.

తీర్మానంలో సూచించబడిన కమిటీ నియమించజాలరని రి. కాని నిపుణులతోనో, అధికారసభ్యులతోనో ప్రభుత్వం ఒక కమిటీని పై కార్యాలనిమిత్తం నియమించదలిచింది. కాని రాష్ట్రకమిటీగాని, జిల్లా కమిటీలుగాని సమస్యను పరిష్కరించజాలవు. విషయ ప్రాధాన్యాన్ని ప్రభుత్వం గ్రహించిందనీ అందువల్ల తీర్మానమును ఉపసంహరించుకొనవలసిందనీ నాయుడుగారిని మంత్రిగారు కోరినారు.

నాయుడుగారు తమ ఉపన్యాసము లవసరంలేదనీ, ఏయేవస్తువులు ఎంతెంత ఉన్నవి; ఎన్నిపల్లె చేయబడినవి, ఎంత మందిరైతులకు విద్యుచ్ఛక్తి ఇవ్వబడింది. మీని సహాయంతో ఎన్నిఎకరాలు సాగవుతున్నది మొదలగునవి తెలియగోరినారు. కొన్నివస్తువులను మనదేశంలో తయారుచేయుటకు వీలుండగా కూడా ప్రభుత్వం చేయుటలేదనిరి. ప్రభుత్వం పరిస్థితిని సమగ్రంగా సమీక్షచేయుచూ ప్రకటించగలదని మంత్రిగారు వాగ్దానమిచ్చిరి. రేపు నాయుడుగారు వచ్చినచో చీఫ్ ఇంజనీరుతో కలిసి ఈవిషయాలపై మాట్లాడవచ్చునని చెప్పిరి. నాయుడుగారు తీర్మానమును ఉపసంహరించుకొనిరి.

ఎరువుల ఉత్పత్తి

అన్నిజిల్లాలలోనూ రైతులకు కావలసిన ఎరువులనుగురించి, ముఖ్యంగా వేరుసెనగపిట్టనుగురించి పరిశీలించి, ఎరువుల ఉత్పత్తి వృద్ధికి సూచనలు చేయుటకు, వాణిజ్యనిర్బంధాలు విధించువిషయం పరిశీలించుటకు కొందరు అసెంబ్లీ, కౌన్సిల్ సభ్యులతో ఒక కమిటీని నియమించవలెనని డి. కృష్ణమూర్తిగారు ఒక తీర్మానమును ప్రతిపాదించిరి.

యస్. రంగారెడ్డిగారు తీర్మానోద్దేశమును తాము హర్షించినప్పటికీ వారు సూచించిన కమిటీ నియామకానికి అంగీకరించజాలమనిరి. ఎరువులు పల్లపుభూముల వారికేకాక మెట్టభూములకుకూడా అవసరమే నని చెప్పిరి. వేరుసెనగ యెగుమతిని నిషేధించినందువల్ల ఉత్పత్తికి ప్రోత్సాహముండక తగ్గిపోగలదనిరి.

ఆర్. సూర్యనారాయణరావుగారు ఈ రాష్ట్రంలో ఎరువుల అవసరాలను గురించి ప్రభుత్వం విచారణ బరపవలసి యున్నదని చెప్పిరి. వేరుశెనగపప్పు కాని కాయలు గాని, పిట్టుగాని యెగుమతిచేయ నీరాదని, ప్రస్తుత ప్రభుత్వపు నిషేధం లేమకు సమ్మతేమేననీ చెప్పిరి. శాసనసభ్యుల కమిటీయే నియమింపబడవలెనని ప్రతిపాదకులు పట్టుబట్టుటలేదనీ, నిపుణులసంఘం నియమించినచో వారు తృప్తిపడగలరనీ సూర్యనారాయణరావు గారు చెప్పిరి.

ముత్తురంగ మెదలియార్ గారు కమిటీలు నియమించడం అంటే సమస్యను వోదులుకున్నట్లే నని చెప్పిరి. ఎరువుల వృద్ధికి ప్రభుత్వం అధిక శ్రద్ధ వహించవలసిన అవసరం ఉన్నదనిరి.

శ్రీ తురగా పురుషోత్తంగారు ఎరువుల ఉత్పత్తి వృద్ధికి విచారణ ప్రస్తుత పరిస్థితులలో అత్యావసరమని చెప్పిరి. రైతులకు బోనస్ పద్ధతిపై ఎరువు, కూపన్లు ఏమీ ఉపయోగం లేక పోతున్నదనిరి. ఎరువుకూపన్లు కష్టపడే రైతుకు దక్కడం లేదు. మక్తాలు తీసుకునే ఈనాం దారుకు ఈ కూపనులు ఇచ్చుచున్నారు. ధాన్యసేకరణలో సహాయ పడ్డం లేదని బీద రైతులకు ఎరువు రావడం లేదు. పెద్ద పెద్ద భూఖామందులు ఎరువు కూపన్లు వందల కొద్దీ తీసుకొని ఎరువుకొని, దాన్ని రైతులకు బ్లాక్ మార్కెట్ ధరలకు అమ్ముతున్నారు. రైతులకు ఎరువులు బాత్తిగా కరువైనాయి. ప్రభుత్వోద్యోగులు నిపుణులతో ఒక కమిటీని నియమించి పరిస్థితిని పరిశీలింపచెయ్యడం సత్వరావసరం. నేడు జనపనిత్తనాల బస్తారు 200 కు అమ్ముతున్నది. పసుపంపద బాత్తిగా క్షీణించిపోయింది. పరిస్థితిని సమగ్రంగా పరిశీలింపచేసి రైతుకష్టాలు తొలగించడానికి వెంటనే ప్రభుత్వం పూనుకోవలెనని చెప్పుచూ తీర్మానమును బలపర్చిరి.

డా॥ జాన్‌గారు బస్ రవానా అధీనం చేసుకోడానికి లక్షలకొద్దీ ధనం వెచ్చించే బదులు ఎరువులపై వెచ్చించి ఆహారోత్పత్తికి తోడ్పడుట మంచిదనిరి.

మంత్రి మాధవమీనన్‌గారు ఈవిషయములో కమిటీవల్ల ఏమీ ఉపయోగంఉండదనిరి. తీర్మానంలో సూచించబడిన కార్యాలన్నీ ప్రభుత్వం చేయగలదనిరి. 2,14.000 టన్నుల వేరుసెనగపిట్టు యీ రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్నది.

ఈ రాష్ట్రంలో మొత్తం 8 లక్షల ఎకరాలలో ధాన్యం సాగగుచున్నది. ఇందులో నూటికి 15½ వంతులకైనా పై వేరుసెనగపిట్టు చాలదు.

ప్రభుత్వం అంత పిట్టునూ సేకరించి జిల్లాలన్నిటిలోనూ అవసరాలను బట్టి పంచుచున్నది. కాని రైతులకు తృప్తి కలగకుండుట సహజమే. వేరుసెనగ యెగుమతిపై భారతప్రభుత్వం నిషేధం విధించింది. వేరుసెనగపిట్టు ఉత్పత్తి వృద్ధికి ప్రభుత్వం ఇప్పటికే చాలా కృషిచేసింది. పట్టణాలలో పెంటను ఎరువుగా తయారుగు చేయడానికి ప్రభుత్వం ఒక కార్యక్రమం ఏర్పరిచింది. ఎముకల ఎరువు యెగుమతి నిషేధించింది. రసాయనపు ఎరువుల పంపకం భారత ప్రభుత్వం చేతిలో ఉంది.

ఎగువుల కూపన్ల ప్రసక్తి రెండు మూడు సాలకిందటనే వచ్చింది ఇదివరలో గ్రామ ఆహారసంఘాల సలహాలపైనా వ్యవసాయ శాఖ డిమాన్‌స్ట్రేటర్ ద్వారానూ ఎరువులు పంచబడినాయి. ప్రభుత్వానికి ధాన్యం అమ్మడానికి అదనపు నిలవలేక పోయినప్పటికీ కూడా అట్టి రైతులకుకూడా సప్లయి చేయడానికి ఏర్పాటైంది. పెద్ద ఈనాందార్లు జమీందార్లు బ్లాక్ మార్కెట్ ధరలకు అమ్ముచున్నచో పట్టుకొని విచారణకు తెచ్చుటతప్ప వేరేమార్గంలేదు.

తీర్మానంలో సూచించబడినట్లు కమిటీనియామకం అవసరంలేదనీ తీర్మానాన్ని ఉపసంహరించుకోవలసిందనీ మంత్రిగారు కృష్ణమూర్తిగారిని కోరారు. కృష్ణమూర్తిగారు తీర్మానము నుపసంహరించుకొనిరి.

ప్రభుత్వోద్యోగుల జీతాలు

చెన్నరాష్ట్రంలో రాష్ట్రప్రభుత్వోద్యోగులకు కేంద్రప్రభుత్వోద్యోగుల వేతన విచారణకమిటీ సూచనలను అమలు పరచవలెనని అబ్దుల్‌తీఫ్ ఫరూఖీగారు ప్రతిపాదించిన తీర్మానమును ఇప్పుడు తీసుకొనకుండా సభను వాయిదా వేయవలసిందని సభానాయకులు డా॥ రాజన్‌గారు ప్రతిపాదించిరి.

ముఖ్యవిషయాలపై చర్చను తప్పించుకొనుటకు ప్రభుత్వయుక్తులు ఉచితంగా లేవని ఆర్. సూర్యనారాయణరావు గారు చెప్పిరి. సభ వాయిదా వేయుటకు అనుమతింపబడింది.

ప్రశ్నోత్తరాలు

స్వరాజ్యగీతాలు

శ్రీ గరిమెళ్ల సత్యనారాయణగారు రచించిన "స్వరాజ్యగీతములు" పై నిషేధం యింకను తొలగింపబడలేదనియు, త్వరలో తొలగింతుమనియు, పి. వీరభద్రస్వామి గారి ప్రశ్నకు ప్రధాని బదులుచెప్పెను.

పెరంబూరు ఎక్సు టెంపన్సు సెంబియం పోలీసుస్టేషను తణికీ క్రింద నున్నదనియు, వేరే పోలీసు అవుటుపోస్టు స్థాపించవసరంలేదనియు వేరొక సభ్యుని ప్రశ్నకు డా॥ సుబ్బరాయనుగారు బదులు చెప్పిరి.

విశాఖమిలిటరీ భవనాలు

పి. వీరభద్రస్వామి ప్రశ్నకు బదులుగా గౌ॥ భక్తవత్సలంగారు యిట్లు చెప్పిరి: విశాఖపట్నంలో మిలిటరీ ఫారము రూ 1 లక్షకు పెట్టమని కోరినారు, కింగుజార్జి ఆస్పత్రియందున్న 4 మిలిటరీ షెడ్లు రూ 1560 లకు (ఆంధ్రపెషికలు కాలేజి హాస్టలు విద్యార్థులకుగాను) ప్రభుత్వంవారు కొనదలచిరి. గోస్తనినది పరభరా కట్టడములకూడ మునిసిపాలిటీకొరకు కొనుటకును, ఇంజనీరింగు పార్కులో నున్న ఇనుము ఉక్కు సామగ్రి వ్యవసాయాభివృద్ధిస్కీము కొరకును కొనుటకు ఢిల్లీ అధికారులతో రాయబారాలు జరుగుచున్నవి.

ప్ర: సేవలు ఇంజనీరింగు కాలేజి కొరకు ఆ భవనాలుపయోగిస్తారా-లేదు

రా. సూ. రావుగారు-వేరం కుదిరేలోగా యితరులకు అమ్మరాదని ఢిల్లీ అధికారులను కోరినారా-జ. కోరితిని.

మదరాసు నగరంలో 1938 సం॥ న 10745 మంది ఇండ్లు లేనివారు గలరనియు, యిపుడు 1 లక్షమంది ఉంటారనియు, యివి కార్పొరేషను అంచనాలు కాని ప్రభుత్వంవారి అంచనా లేవి లేవనియు, గౌ॥ డానియలు తామసుగారు ఆదిత్యనుగారికి బదులు చెప్పిరి. కార్పొరేషనువారు 660 మంది బిక్షుకులకు వసతిగృహం నిర్మించిరని తెలిపిరి.

తెలుగు పండితుల జీతాలు

జిల్లాబోర్డులు మునిసిపాలిటీలందు సెకండరీబడులలో తెలుగు సంస్కృతం పండితులకు యీదిగువరీతి జీతాల స్కేల్సు క్రొత్తగ నిర్ణయింపబడినవని విద్యాశాఖ మంత్రిగారు వీరభద్రస్వామిగారికి బదులుగ చెప్పిరి:—ఎల్. టి గ్రేడు రూ 70-5-140. 1 వ గ్రేడు 60-4-100/5-180. 2 వ గ్రేడు 40-1½-70.

మిడిలుస్కూలు పండితులు 2 వ గ్రేడులోనుందురు. ఇపుడు 1, 2 గ్రేడులకు నిర్ణయించిన అర్హతలేని పండితులు రూ. 45-3/2-75 స్కేలులోనుంటే 60-4-100 స్కేలుకి మార్చబడుదురు. 30-2/2-50 స్కేలులో నున్నవారికి 40-1-60 స్కేలు సంగబడును. హైస్కూలులోపాఠం చెప్పే 2 వ గ్రేడువారికి అదనంగా నెలకు రూ 10 ఒసంగబడును.

1947 మే మాసంలో యీ జీతాలు సవరింపబడి 1-1-47 తేదీనుండి ఒసంగబడుచున్నవి. కొన్ని మునిసిపాలిటీలు యీ క్రొత్త స్కేల్సు యివ్వలేదని తెలిసింది. ఇమ్మని ఉత్తరువు చేస్తిమి.

రా. సూ. రావుగారు—మునిసిపాలిటీలకు డబ్బు చాలకున్నచో ప్రభుత్వంవారు ధనసహాయం చేయుదురా?

మంత్రి: చేయరు. మునిసిపాలిటీలు విద్యార్థుల జీతాలు పెంచవచ్చు. కాని పండితులకు క్రొత్త స్కేలు ఇచ్చితీరాలి. తెలుగు పండితుల విషయంలో ఉత్తరువులు సరిగా అర్థంకాక ఆలస్యం జరిగింది కాని వారికిగూడ ఒసంగబడును.

కావలెను

మెసర్సు నేషనల్ న్యూట్రిమెంట్సు లిమిటెడ్ (పేరొందిన వైటామిన్లు తయారుచేయువారు) తాలూకు గిన్నె పర్‌ఫీట్‌చేసిన షేర్లను అమ్ముటకు పలుకుబడి గలవారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. కంపెనీకి ఆర్డినరీ షేర్సుమీద 20%, డెఫర్డుషేర్సుమీద 100%, ప్రిఫరెన్సు షేర్సుమీద 7½% వంతున డివిడెండు చెల్లింపబడియున్నది. వివరములకు:- మేనేజింగు ఏజంట్లు: 12, చౌరింగీ స్క్వేర్ కలకత్తా.

ప్రకటన

బెంగాల్ నాగపూర్ అండ్ ఈస్టు ఇండియన్ రైల్వేస్

ఈయేడు క్రిస్టమస్ సెలవులకు కన్సెషన్ టిక్కెట్లు యివ్వబడవు.

రాబోవు క్రిస్టమస్ సెలవులలో బెంగాల్ నాగపూర్ అండ్ ఈస్టు యిండియన్ రైల్వేలమీద, తిరుగు ప్రయాణపు కన్సెషన్ టిక్కెట్టు యివ్వబడవు.

చీఫ్ కమర్షియల్ మేనేజరు,
ఇ. ఐ. రైల్వే.
కమర్షియల్ ట్రాఫిక్ మేనేజరు,
బి. ఎన్. రైల్వే.



డాల్డా—రుచికరమైన పూరీలకు, కూరలకు, పులుసులకు మరియు తియ్యటి పదార్థములకు

డాల్డా నమ్మకమైన వంటపదార్థము ఇది దీనితో వండిన ప్రతి పదార్థముయొక్క రుచిని వృద్ధిచేయును. ఇది పోషక ఆహారముగా మీయొక్క పరిపూర్ణమైన ఆహారములో ఒక భాగమైయున్నది ఇది చేతితో ముట్టుకొనబడలేదు కావునను, పీడాచేయబడిన డబ్బాలలో మాత్రమే అమ్మబడుటచేతను, ఇది ఎల్లప్పుడు క్రొత్తగాను, శుభ్రముగాను, సురక్షితముగాను యుండును

ఖరీదు ఎక్కువైన ఆహారము మంచి ఆహారమా?
మీ ఆహారమును సరియైన పద్ధతితో వండెదరా?
మీరు వదిలిపెట్టిన మిగులును మంచి విధముగానుపయోగించుచున్నారా?

ఇప్పుడు కొన్ని ఆహారపదార్థములు చాల ఖరీదుగానున్నప్పటికి వీటితో సమానముగా పోషక గుణములు గలిగియున్న ఇతర ఆహారపదార్థములు తక్కువ ఖరీదుకు దొరుకుచున్నవి అయితే సరిగా వండకపోతే ఈ గుణములు నశనమగును మరియు ఆహారము యొక్క రుచి తగ్గును అందువలన, మీ ఆహారమును ఏ విధముగా ఎన్నుకోవాలి, ఏ విధముగా వండాలి, మరియు ముఖ్యముగా ఈ కమ రోజులలో ఏ విధముగా దుర్వ్యయముచేయకుండ యుండాలి మొదలైన ఆహారవిషయములన్నింటిగురించి తెలుసుకొనుట ఆవశ్యకము

ఇందువలన క్రొత్తగా మేము ఏర్పఱచిన డాల్డా అడ్‌వైసరీ సర్వీసు ఆహారవిషయమై తెలుసుకొనదలచుకొన్న ప్రతివారు ఉపయోగించుకొనవచ్చునని మేము నిశ్చయించాము ఇది ఉచిత సేవ ఆరోగ్యము, పోషకత్వము, వివిధమైన ఆహారపదార్థములను తయారుచేయు విధములు వంటగృహములో మితవ్యయము మొదలైన విషయములందు ఉచితముగా సలహా నివ్వగలదును

ఉచిత సలహాకొరకు వివ్వాలో — లేక ఏరోజైనను వ్రాయండి.

ది డాల్డా అడ్‌వైసరీ సర్వీస్
పోస్ట్ బాక్సు నంబరు 353
బొంబాయి 1

HVM. 65-86 TL THE HINDUSTAN VANASPATI MANUFACTURING CO, LTD.

సమయమునకు..

దీనికొరకు..

PSG ఆయిల్ ఎక్స్ పెల్లరు



పి.యస్.జి. ఇండస్ట్రియల్ ఇన్స్టిట్యూటు.
పీళమేడు. కోయంబత్తూరు. యస్. ఇండియా